313649 Final 4 Pages missing

ఆయుధ సామగ్రి సప్లయిలను నిరోధించుట

అంతర్జాతీయ స్థాయిసంఘమువారి నిర్ణయము

విదేశములవాలంటరీలవిషయమై 4వ తేదిచర్చజరుగును

స్పెయిను విదేశాంగమంత్రి అమెరికా అధ్యక్షునకు పంపిననందేశము

నికర్గవ ప్రభుత్వము హారు జెనరలు, ఫ్రాంకోప్రభుత్వమును అంగీకరించిరి

అంతర్జాతీయ స్థాయిసంఘసమావేశము

లండను, డిశంబరు 2:—

నేటి దినము క్లిమన్ ప్రభువుగారి అధ్యక్షతను లండనులో అంతర్జాతీయ స్థాయిసంఘ సమావేశము జరిగినది సమావేశము ముగియుగనే ఈ క్రింది ప్రకటన గావింపబడినది:—

స్పెయిను దేశమునకు ఆయుధ సామగ్రి సప్లై కొనుండునట్లు విదేశ రాజ్యముల ప్రతినిధులు తనిఖీచేయుచుండుటకై ఒకవిధానమును నేటిదినము సమావేశమున అంతర్జాతీయ స్థాయిసంఘమువారు తయారుచేసిరి. ఈవిధానపు వివరములు స్పెయిను ప్రభుత్వమువారికి తిరుగుబాటుదారులకు వెంటనే పంపబడును. తిట్టస్థ విధానపు టూడంబడికే తృప్తికరమగు విధమున అనుసరింపబడుట లేదని బ్రిటిష్ ప్రభుత్వమువారు అభిప్రాయపడుచున్నారనియు, విదేశములనుండి వాలంటరీలు అధికముగ స్పెయినుకు పోవుచుండుట ఉచితముగ లేదనియు బ్రిటను ప్రతినిధి క్లిమన్ ప్రభువుగారు నేటి సమావేశమున స్పష్టపరచిరి. విదేశములనుండి వాలంటీరులు స్పెయిను పోవు విషయమై చర్చించుటకు స్థాయిసంఘమువారికి అధికారమున్నదా లేదా అనువిషయమైగొంత భేదాభిప్రాయము లున్నను ఉపసంఘమువారీవిషయమై డిసంబరు 4వ తేదిన చర్చ సలుపవలయునని తీర్మానింపబడెను.

రూజ్‌వెల్టుగారికి స్పెయినుమంత్రి సందేశము

వలెన్షియా, డిసంబరు 2:—

నేటిదినము అమెరికా రాజ్యముల శాంతి మహాసభ ప్రారంభమహోత్సవమును రూజ్‌వెల్టుగారు జరుపనున్నారు. ఈసందర్భమున స్పెయిను ప్రభుత్వపువిదేశాంగమంత్రిగారురూజ్‌వెల్టుగారికి ఈక్రింది తంతివార్త పంపిరి:—అమెరికా ఖండమునకు స్పెయిను ప్రజలకును అనాదినుండియు స్నేహసంబంధము లున్నవి. సైనికబలముతో ఒకరాజ్యముహారు మరియొక రాజ్యమును స్వాధీనపరచుకొనుటకు అంగీకరింపకూడదని 1932 వ సంవత్సరములో 19 రాజ్యములు కలసి ఒకఒడంబడికను గావించుకొని ఒక ప్రకటన గావించినవి నేడు స్పెయినురాజ్యభాగమగు బాలెరిక్ దీవులు విదేశపు సేనల స్వాధీనమునందున్నవి. ఈఅంశమును మీరు గమనింపవలయునని సూచించుచున్నాను."

నికర్గవప్రభుత్వము జెనరలు ఫ్రాంకోప్రభుత్వమును అంగీకరించుట

లిస్బను, డిశంబరు 2:—

నికర్గవప్రభుత్వమువారు జెనరలు ఫ్రాంకోగారి ప్రభుత్వమును అంగీకరించిరని తిరుగుబాటుదారుల కేంద్రమగు సాలమాంకనుండి బ్రాడ్‌కాస్టుద్వార ఒకవార్తప్రకటింపబడినది. [నికర్గవ రాజ్యము ఉత్తర అమెరికా ఖండమున మెక్సికో రాష్ట్రమునకు దక్షిణముననున్న ఒక చిన్నరాజ్యము].

మాడ్రిడు యుద్ధము

లండను, డిశంబరు 2:—

తిరుగుబాటుదారులు పశ్చిమదిక్కునుండి మాడ్రిడు నగరమును స్వాధీనపరచుకొనవలయునని సంకల్పించుకొనినట్లు తోచుచున్నది. పోజులో ప్రాంత్యమున తిరుగుబాటుదారులు విషవాయువులను ప్రయోగించి ప్రభుత్వసేనలను చెదరగొట్టి ఆప్రాంత్యమును స్వాధీనపరచుకొనిరి. నిన్నటిదినము రాత్రియంతయు ఘోరమగు యుద్ధము జరిగినది. బోడిల్లా గ్రామమును తిరుగుబాటుదారులు స్వాధీనపరచుకొనిరని ప్రభుత్వమువారు అంగీకరించుచున్నారు. కాసడికాంపో ప్రదేశమున ప్రభుత్వసైనికులు తిరుగుబాటుదారుల నెదిరించిరి. తిరుగుబాటుదారులు విజయము గాంచిరనియు టాంపలను తిరుగుబాటుదారులు స్వాధీనపరచుకొనిరనియు వార్త వచ్చినది.

కడచినవారములో ప్రభుత్వమువారికి కొత్తగ 90 విమానములు వచ్చినవనియు వైమానిక బలమునందు తిరుగుబాటుదారులకన్న ప్రభుత్వమువారే మిన్నగ యున్నారనియు చెప్పవచ్చును. నిన్నటి దినము ప్రభుత్వ విమానములు కొన్ని నగరముపై తిరుగుచుండెను. ఈ విమానములన్నియు ఆధునిక పద్ధతుల ననుసరించి నిర్మింపబడిన విమానములుగ నున్నవి.

లారీలతో నిండిన బ్రిటిష్ స్టీమరు ఆపబడుట

మాల్టా, డిసంబరు 2:—

రష్యాయాండలి, అడెస్సా రేవునుండి స్పెయినునందలి కార్తజీన రేవునకు నూరు లారీలను ఒక బ్రిటిష్ నావ తీసికొని పోవుచుండెను. నిన్నటిదినము పార్లమెంటుసభలో బ్రిటిష్‌నావలు స్పెయినుకు ఆయుధసామగ్రిని తీసికొనిపోవుటను నిషేధించుచు ఒకచట్టము ఆమోదింపబడెను. లారీలను ఆయుధసామగ్రిగ పరిగణింపవచ్చునా అను విషయమై సందేహమేర్పడుటచే మాల్టాయందలి బ్రిటిష్‌నావికాధికారులు ఈ స్టీమరును ఆపి, అవిషయమై ఉత్తరువులను పంపవలయునని బ్రిటిష్‌ప్రభుత్వమువారికి తంతివార్త పంపిరి.

ఎడ్వర్డు రాజు పెండ్లి

రాజ్యాంగ విషమావస్థ

మతవిషయముల ప్రసక్తి లేకుండుట

బిషపు బ్రాడ్ఫర్డు విమర్శ

రాజుగారికి మంత్రివర్గమునకు భిన్నాభిప్రాయములు

లండను, డిశం 3:—

నెటి దినము ఉదయము లండను నగరవాసుల నిద్రమేల్కొని మిసల ప్రాముఖ్యమగు సమస్యఅను శీర్షికను అన్నిపత్రికలు ప్రకటించిన సంపాదకీయములను చదివిరి. బాల్డ్విను గారు నిన్నటి దినము సాయంకాలము రాజుగారిని సందర్శించి వివాహము విషయమై వారు గావించుకోనుయున్న ఏర్పాటులు మంత్రివర్గమువారికి తివమగు ఆందోళనము కలుగజేయుచున్నవనియు ఈసమస్య తృప్తికరమగు విధమున పరిష్కారము కాకున్నచో సామ్రాజ్యమున కంతయు అనువర్తించుగొప్ప రాజకీయ సంక్షోభస్థ ఏర్పడగలదని చెప్పదని అన్నిపత్రికలు ప్రకటించుచున్నవి.

లండను, డిసంబరు 2:—

బ్రిటనులో ఒక ముఖ్యమగు రాజకీయసమస్య ఉదయించినది. రాజుగారు రాజ్యాంగ వ్యవహారములందు గాక ఇతర వ్యవహారములందు తన జీవితమును తనకు తోచినవిధమున గడపుకొనుటకు స్వాతంత్ర్యమున్నదా లేదా అను సమస్యవిషయమై తీవ్రమగు భేదాభిప్రాయము లేర్పడినవి. మతవిషయములందు రాజుగారు ఉపేక్షాభావమును ప్రకటించుచున్నారనియు, తన జీవితమునంతయు దేశక్షేమమునకై అర్పించుటకు రాజుగారు సిద్ధముగ నుండవలయునను ఆదర్శమును రాజుగారు పాటించుట లేదనియు కొన్ని పత్రికలు సంపాదకీయములు ప్రకటించినవి.

ఎడ్వర్డురాజుగారు

లండను, డిశంబరు 2:—

రాజుగారి పట్టాభిషేక కార్యక్రమవిధానమునందు కొన్ని మార్పులను గావింపవలయునని బర్మింగుహాం బిషప్‌గా రిపీలల ఒక సూచన గావించి యుండిరి. ముఖ్యమగు ప్రతి ఉత్సవము సందర్భమునను 'కమ్యూనియన్ సర్వీసు' జరుపుట క్రైస్తవుల ఆచారమై యున్నది [కమ్యూనియను సర్వీసందు మావకళ్యాణమునకై తన జీవితమును ధారపోసిన క్రీస్తును సంస్మరించుచు, అతని మాంసము రక్తమునకు బదులుగ రొట్టె సారాయి యుంచి ప్రార్థనలు సలిపి, ఈ రొట్టె సారాయిని పంచిపెట్టుట జరుపబడును.] రాజుగారి పట్టాభిషేకము సందర్భమున ఈవిధమున కమ్యూనియను సర్వీసు జరుపుట అనవసరమని బర్మింగుహాం బిషప్ గారుసూచించియుండిరి.

బ్రాడ్ఫర్డు బిషప్పుగారి విమర్శ

బ్రాడ్ఫర్డు బిషప్ అను డాక్టరు బ్లంటుగారు ఇటీవల జరిగిన డయోసీసియను మహాసభయందు బర్మింగుహాం బిషప్‌గారు గావించిన సూచనను తీవ్రముగ ఖండించుచు ఈక్రిందివిధమున మాట్లాడిరి:—

చర్చలలో జరుపబడు దైవారాధనయందు కమ్యూనియను సర్వీసు ప్రధానమైనది. రాజుగారి పట్టాభిషేకము సందర్భమున కమ్యూనియను సర్వీసు జరుపుటమంచిదే' లనే గాక దైవారాధనకే అవమానకరమని యనుచున్నది. రాజుగారు తనజీవితమునంతయు దేశమునకై ధారపోయుటకు సంకల్పించుటయే ఈపట్టాభిషేకపు టుత్సవపు పరమార్థము. ఇందులకు రాజుగారికి భగవంతుని ఆశీర్వాదసమృద్ధి అవసరము. ఇతరులకువలెనే తనకుకూడ భగవంతుని కృప ఆశీర్వాదములు అవసరమని రాజుగారు గుర్తెరిగి యున్నారని యే నమ్ముచున్నాను. ఇట్టినమ్మకమున్నదని రాజుగారు తనజీవితమున తగు నిదర్శనముల నిచ్చుటలేదని మాబోటివారు ఇంచుక విచారించుచున్నాము."

డాక్టరు బ్లంటుగారి ఉపన్యాసమును ఆధారముగ గైకొని రాష్ట్రములందున్న కొన్ని పెద్దపత్రికలు ఈవిషయమై సంపాదకీయవ్యాసములు ప్రకటించినవి.

బర్మింగుహాం పోస్టు

బర్మింగుహాంపోస్టు పత్రిక ఈ విషయమై ఈ క్రిందివిధమున సంపాదకీయవ్యాసమును ప్రకటించినది:—

బ్రాడ్ఫర్డు బిషప్‌గారి హెచ్చరికకు ఎక్కువ ప్రాముఖ్యమివ్వవలసి యున్నది. రాజుగారి రాజ్యాంగవ్యవహారములను వ్యక్తిగతజీవితమును ఎడతీయుటకు వీలులేదని ఈదేశపు ప్రజలేకాక సామ్రాజ్యమునందలి అన్నిదేశములప్రజలు నమ్ముచున్నారు."

యార్క్‌షైరు పోస్టు

యార్క్‌షైరు పోస్టు పత్రిక ఈ క్రిందివిధమున సంపాదకీయవ్యాసమును ప్రకటించినది:—

అమెరికా పత్రికలయందును, డొమినియనుల పత్రికలయందును ఇటీవలనే రాజుగారివిషయమై కొన్నివదంతులు ప్రకటింపబడినవి. రాజుగారు తన జీవితమునంతయు సామ్రాజ్యక్షేమమునకై అర్పింపనిద్ధముగ నుండవలయునని డాక్టరు బ్లంటుగారు గావించినసూచన ఈకాలమునందు ఎంతముఖ్యమైనదో రాజుగారు గ్రహింపకున్నారని మావంటివారు పలువురు భయపడుచున్నారు. కావున రాజుగారి వ్యక్తిగతజీవితము విషయమై రాజుగారికి మంత్రులకు వివాదమేర్పడి, అది ప్రధానమగు రాజకీయసమస్యగ పరిణమించిన దేశీయులకందరకు విచారము ఆశాభంగము ఏర్పడగలదు."

మాంచెస్టరుగార్డియను

మాంచెస్టరుగార్డియను పత్రిక ఇట్లు వ్రాసినది:—

కడచిన శుక్రవారము జరిగిన మంత్రివర్గ సమావేశమున ఈ సమస్యనుగురించియే చర్చ జరిగినదని తోచుచున్నది. బ్రిటిష్ సామ్రాజ్యక్షేమమునకు సంబంధించిన అన్నివిషయములందును రాజుగారు మంత్రుల సలహాల ననుసరించుట అవసరమా కాదా అను సమస్యపై మంత్రివర్గమువారు చర్చించిరని ఊహించుచున్నాము."

ఇదేవిధమున రాష్ట్రములందు ప్రకటింపబడు ఇతర పత్రికలు కూడ సంపాదకీయ వ్యాసములు ప్రకటించినవి.

లండను పత్రికలు

లండనుపత్రికలు బ్రాడ్ఫర్డుబిషప్‌గారి ఉపన్యాసమునకు ప్రాముఖ్యమిచ్చుచున్నవి గాని ఏ పత్రికకూడ ఇంతవరకు సంపాదకీయవ్యాసమును ప్రకటింపలేదు.

ప్రధానమంత్రి రాజుగారిని సందర్శించుట

ప్రధానమంత్రి బాల్డ్విను గారు నేటిదినము సాయంకాలము రాజుగారిని సందర్శించి దీర్ఘకాలము మాట్లాడిరి. ఈసమస్యను గురించియే ప్రధానమంత్రి రాజుగారిని సందర్శించిరని ఊహింపబడుచున్నది. ఈ వార్తలవల్ల వర్తకులలో ఆందోళనము అధికమైనది. స్టాకు ఎక్సుఛేంజిమార్కెటునందు ధరలు తగ్గినవి.

బ్రాడ్ఫర్డుబిషప్‌గారిప్రకటన

లండను, డిసంబరు 2:—

నేటిదినము రూటరుప్రతినిధి బ్రాడ్ఫర్డు బిషప్‌గారిని సందర్శించి పత్రికలయందు ప్రకటింపబడిన వ్యాఖ్యలనుగురించి ప్రశ్నింప వారిట్లు చెప్పిరి:—

నా ఉపన్యాసమునకు పత్రికలు అపార్థములను కల్పించినవి. ఉపన్యాసమునందు రాజుగారిని విమర్శించు వాక్యమొక్కటియేయుండెను. మతవిషయములం దాసక్తిలేనివారివలె రాజుగారు జీవితము గడుపుచున్నారని మాత్రమే నేను చెప్పియుంటిని. నేను ఆరువారములక్రిందట ఉపన్యాసమిచ్చియుంటిని. ఇంతకాలము గడచిన పిమ్మట ఈపత్రికలు ఇట్టివ్యాఖ్యలు ప్రకటించుట ఆశ్చర్యకరముగ నున్నది. రాజుగారి వ్యక్తిగత జీవితమునుగురించి నేనెట్టి ప్రస్తావనగా వించియుండలేదు. ఏలననగా నాకు ఆ విషయమై ఏమియుం తెలియదు. మతవిషయములందు రాజుగారు ఉదాసీనత చూపుటనుగురించి నేను విమర్శించితిని."

లండనుపత్రికల వ్యాఖ్యలు

మార్నింగుపోస్టు పత్రిక

లండను, డిసంబరు 3:—

నేటిదినము లండనుపత్రికలు బ్రాడ్ఫర్డుబిషప్‌గారి ప్రకటనపై సంపాదకీయవ్యాసములు ప్రకటించినవి. మార్నింగుపోస్టుపత్రిక ఈక్రిందివిధమున సంపాదకీయవ్యాసమును ప్రకటించినది:—

తన ప్రకటనకు పత్రికలు అపార్థములు కల్పించినవని డాక్టరు బ్రాడ్ఫర్డుగారు తెలుపుట ఆశ్చర్యము కలుగజేయుచున్నది. వీరి ఉపన్యాసము చదివినచో దానికి ఒకటే అర్థము చెప్పుటకు వీలగును. వీరు అనవసరముగ ఒక పెద్ద వివాదమును ప్రారంభించిరి. ఇంగ్లాండునందును విదేశములయందును రాజుగారి విషయమై వ్యాపించిన వదంతులు కేవలము నిరాధారమైనవనియు విశ్వసనీయము కావనియు రాజభక్తిగల కోట్లకొలది బ్రిటిషుసామ్రాజ్యపు పౌరులపక్షమున మేము రూఢిగచెప్పగలము. ఈ విధమున విదేశములందును యీదేశము నందును యిట్టి వదంతులు వ్యాపించుటచే తీరని నష్టము కలుగ జేయును.

డెయిలీ టెలిగ్రాఫు

డెయిలీ టెలిగ్రాఫు" అను క్రిక్షికను కీయవ్యాసమును ప్రకటించి.

నిన్నటి దినము మంత్రివర్గ సమస్యనుగురించియే చర్చజరినదనిచెన్నది. ఇటీవల బ్రిటిష్ చరిత్రయం సమస్య ఉదయించి యుండలేదు. రాష్ట్రగత జీవితమునుపట్టి మంత్రులకుండవలసిన బంధములు బాధ్యత ఒకముఖ్యసమస్యగ ఎర్పడినది. స్వంతవ్యవహారములను తన కిష్టమువచ్చిన విధమున రాజుగారు నిర్వహించుకొనవచ్చును కాని కొన్ని సందర్భములయందు వారి స్వంత వ్యవహారములు ప్రజలకుసంబంధించిన విషయములుగ నున్నప్పుడు సాంప్రదాయములకు బద్ధుడైన రాజు తనవ్యక్తిస్వాతంత్ర్యమును విడనాడి తన హోదాస్థితికిని అనుగుణ్య మగువిధమున ప్రవర్తింపక తప్పదు. ప్రధానమంత్రిగారు రాజుగారిని సందర్శించి ఈ సమస్యనుగురించి చర్చసలుపుట ఎంతయో ఉచితముగ నున్నది. ఈసందర్భము మంత్రివర్గమువారి అభిప్రాయములను రాజుగారికి స్పష్టపరచుటకు ప్రధాన మంత్రిగారే అర్హులైనవారు. రాజుగారి అన్నివిషయములను ఆలోచించి సరియగు నిర్ణయమును గావించుకొనెదరని మాకు నమ్మకమున్నది. రాజుగారి వ్యక్తిగతగౌరవము, రాజుగారియొక్కయు రాజ్యరుయొక్కయు గౌరవక్షేమములకు అనుగుణ్యమగు నిర్ణయమే సరియగునిర్ణయ మని మా అభిప్రాయము.

ఈసందర్భమున రాజుగారు గావించు నిర్ణయము కేవలము వారికి సంబంధించినది కాజాలదు. ఇయ్యది బ్రిటను రాజునకు బ్రిటిషుసామ్రాజ్యమునకు సంబంధించి దిగ యుండును. నేను సామ్రాజ్యమునందలి అన్నిభాగములను ఒకటి కలుపుటకును సామ్రాజ్యమునందలి ప్రజలకందరకును ఏకీభావమును కలుగజేయుటకును బ్రిటను రాజు సాధనభూతుడుగ నున్నాడను విషయమును మరువకూడదు. రాజుపట్ల సామ్రాజ్యపు ప్రజలు గాఢమగు భక్తివిశ్వాసము ప్రేమగలవారై యున్న విషయమునుకూడ మరువకూడదు. కావున రాజుగారు ఈ సందర్భమున స్థిరమైనట్టివియు సామ్రాజ్యక్షేమమునకు సంబంధించినట్టివియు అగు ఈఅంశములను దృష్టియందుంచుకొని వ్యక్తిసౌఖ్యములను పాటింపక సామ్రాజ్యావసరములు ప్రధానములని తలచి తగు నిర్ణయము గావించెదరని నమ్ముచున్నాము. ఎడ్వర్డురాజుగారు రాజ్యాధికారములను వహించిన ఈ కొలదిమాసములలో తన రాజ్యధర్మములను ఆదర్శప్రాయమగువిధమున నిర్వర్తించిరి. అన్ని తరగతుల ప్రజలపట్ల ప్రేమ విశ్వాసములను ప్రకటించుచుండిరి. ఇట్టి ఆదర్శప్రాయుడగు రాజుగారి విషయయమై ఈవిధమున వ్రాయవలసివచ్చినందులకు వగచుచున్నాము. అన్నితరగతుల వారు రాజుగారి క్షేమమునే కోరుచున్నారు, కావునే రాజుగారు తన గౌరవప్రతిష్ఠలకును సామాన్యక్షేమమున - కనుగుణమగు విధమున నిర్ణయము గావించుకొనెదరని నమ్ముచున్నాము.

న్యూసు క్రానికలు పత్రిక

న్యూసుక్రానికలు పత్రిక ఈక్రింది సంపాదకీయ వ్యాసమును ప్రకటించినది:—

రాజుగారికి ముఖ్యమగు మిత్రవర్గమునందు ఒక అమెరికాదేశపు స్త్రీయున్నది. సరియగు సమయము వచ్చినప్పుడు ఈ మెను వివాహమాడవలయునని రాజుగారి అభిలాషయై యున్నట్లు తెలియుచున్నది. ఈ సతి ఇంగ్లాండు రాణిగ నుండుటకు అర్హురాలా యను సమస్య ఉదయించుచున్నది. ఈవిషయము పరిష్కరింపవలసినది రాజుగారా లేక ప్రజాభిప్రాయమును వ్యక్తపరచు ప్రభుత్వవర్గమా అను సమస్యకూడ ఉదయించుచున్నది. తన జీవిత సుఖదుఃఖములను పంచుకొను భార్య ఎవరుగ నుండవలసినది నిర్ణయించుకొను అధికారము రాజుగారి కున్నది. కాని ఈ దేశపు రాణి ఎవరుగ నుండ వలయును విషయమును నిర్ణయించు అధికారము పార్లమెంటువారి కున్నది. ఇది బ్రిటను రాజవంశమునకు సంబంధించిన అంశమగుటచే ఇది రాజకీయ సమస్య యగుచున్నది. కావున ఈ విషయమున రాజుగారు భాగ్యశాలగల మంత్రుల అభిప్రాయములను అనుసరింపక తప్పదు.

న్యూస్‌క్రానికలు

న్యూస్‌క్రానికల్ పత్రిక ఈవిషయమై ఇట్లు వ్రాసినది:—ఈ సందర్భమున రాజుగారి సౌఖ్యమునకు అవాంతరము కలుగనివిధమును, రాజసాంప్రదాయములు గౌరవప్రతిష్ఠలకు భంగ మేర్పడని విధమున ఈ సమస్య పరిష్కరింపబడగలదని ఇట్టి పరిష్కారము సామ్రాజ్య ప్రజలకు సంతోషమును కలుగజేయగలదనియు నమ్ముచున్నాము.

రాజుగారు రాజ్యము వదలుకొనెదరా?

డెయిలీమెయిలు

డెయిలీమెయిలు పత్రిక ఈక్రిందివిధమున సంపాదకీయవ్యాసమును ప్రకటించినది:—

ఈసమస్యను సరసమగువిధమున మంత్రివర్గమువారు రాజుగారు పరిష్కరింపవలయునని సామ్రాజ్యపు ప్రజలందరు ఎదురుచూచుచున్నారు. ఈసమయమున ఈసమస్యపై రాజుగారు రాజ్యమును వదలుకొనిన రాజభక్తిగలకోట్లకొలది ప్రజలకు తీవ్రమగు విషాదమును కలు. [illegible] పని ప్ర[illegible] చున్నాము.

[illegible]

[illegible] స్య[illegible] అనుసరిం[illegible] దుంచుటకై [illegible] నది. ఈ బిల్లు ప్రవేశపెట్టబడును.

ప్రాన్సు నావికాబలము వృద్ధిచేయబడును

నావికాశాఖమంత్రి ప్రకటన

పారిస్, డిసెంబరు.

ప్రాన్సు నావికా శాఖమంత్రిగా పనిచేయుచున్న నేటిదినము ప్రాన్సు పార్లమెంటు సభలో ఈ క్రింది ప్రకటన గావించిరి:—

1938 సంవత్సరమగు నరికి 85 వేల టన్నులు ప్రమాణముగల 5 యుద్ధనావలను 10 వేల టన్నుల ప్రమాణముగల 10 క్రూయిసర్లను ప్రాన్సు ప్రభుత్వమువారు నిర్మింపగలరు. ఇందులకు దాదాపు 2500 మిలియనుల ఫ్రాంకులు వ్యయమగునని అంచనా వేయబడినది. (550 ఫ్రాంకుల విలువ 100 రూపాయలు.)

మాల్టా నావికాకేంద్రము

మార్పవలయునను ఉద్దేశములేదు

ఈడెనుగారి ప్రకటన

లండను, డిసంబరు 2—

నేటిదినము కామన్సుసభలో రాడ్‌బోన్ ప్రభువుగారి ప్రశ్నకు ప్రత్యుత్తరమిచ్చుచు ఈడెనుగారు ఈక్రింది ప్రకటన గావించిరి:—

మధ్యధరా సముద్రమునందలి బ్రిటను నావికాకేంద్రమును మాల్టా ద్వీపమునుండి మరియొక ప్రాంతమునకు మార్పవలయునని ప్రభుత్వమువారు ఉద్దేశించుచున్నట్లు గావింపబడిన ప్రకటనలు కేవలము నిరాధారములైనవి. ప్రభుత్వమువారికిట్టి ఉద్దేశమెంతమాత్రము లేదు. బ్రిటిష్ సామ్రాజ్య సంరక్షణ అవసరములకును, మాల్టా సంరక్షణకును అవసరమగు ఏర్పాటులను జరుపవలయునని సంకల్పించుకొని యున్నారు.

ఆయుధ కార్యక్రమ

సర్ థామస్ ఇన్సుకిప్ గారి ప్రకటన

లండను, డిసంబరు 2:—

నేటిదినము పార్లమెంటుసభలో ప్రశ్నోత్తరముల సమయమున పంరక్షణశాఖమంత్రి సర్ థామస్ ఇన్సుకిప్‌గారి క్రింద్రిప్రకటన గావించిరి.

ఆయుధనిర్మాణ కార్యక్రమము ప్రభుత్వమువారు నిర్ణయించుకొనిన విధమున ఎట్టిఅవాంతరములులేక కొనసాగుచున్నది. తుపాకిసుండ్ల ఉత్పత్తిస్థాపన మిసల తృప్తికరముగ నున్నది. కాని విమానముల నిర్మాణవిషయమున మాత్రము కొంతఆలస్యము జరుగుచున్నది. ఇందులకుగాను ఇతర దేశములనుండి 4 లక్షలపౌనుల విలువగల విమానములకు సంబంధించిన సామగ్రిని తెప్పించుటకు ప్రభుత్వమువారు తీర్మానించుకొనిరి. ఆర్డరులు ఇచ్చునప్పుడు డొమినియనులలో విమానములను తయారుచేయు కంపెనీలకు ప్రాధాన్యము ఇవ్వబడును".

పూర్వపు గ్రీకు మంత్రుల అరెస్టు

ప్రభుత్వముపై కుట్రపన్ను చున్నారని నేరమారోపింప బడుట

యేథెన్

ప్రభుత్వమును తల[illegible] ఉద్దేశ్యముతో కొంత[illegible] త్రులు పెద్ద ఉద్యోగస్థు[illegible] రను నేరమునకుగాను [illegible] యన్ యన్. ద్వీపముల క[illegible] వచ్చువార్త లన్నియు [illegible] చున్నవి.

కలుగ జేయును.

వివిధభాగము

కలుగజేయు

టవసరప

ప్రవర్తించి[illegible]

ఆదర్శప్రాయమగు

నమ్ముచున్నాము.

"ఆంధ్రపత్రిక" తుపాను నష్టనివారణ నిధి

విరాళములకై విజ్ఞప్తి

ఆంధ్రమండలములో తుపానువలన నపారమగు నష్టము గలిగినది. పంటలు, పశువులు, ధాన్యము, యిండ్లు సర్వమును గోల్పోయినవారు గలరు.

ధర్మాత్ములు యథాశక్తిని ధనరూపమునను, వస్తురూపమునను సహాయము జేయ ప్రార్థితులు.

విరాళముల బంపగోరువారు ఆంధ్రపత్రికా కార్యాలయమునకు బంప ప్రార్థితులు. ధనమును పంపువారిపేర్లు ఆంధ్రపత్రికలో ప్రకటింపబడును.

కా. నాగేశ్వరరావు.

2-12-36 వరకు ఆంధ్రపత్రికలో చేరిన మొత్తము	రు	2199-5-0
3-12-36 తేదిని చేరిన వివరములు		
రాజమహేంద్రవరము ఎలక్ట్రికుపట్లయి కార్పొరేషనుఉద్యోగులు జి. డి. ఏ. పి. వెంకటరావుగారిద్వారా పంపినది	13-11-0	
కర్నూలుజిల్లా శిరువెళ్లతాలూకా యర్రగుంట్ల గ్రామస్తుడు జి. బుచ్చప్పగారు తన వివాహసమయమున నంద్యాల స్థిరపరు టి. ఎ. సుబ్బయ్య బి ఎ. బి. ఎల్ గారి ద్వారా పంపినది	8-0-0	
మదరాసులో ఆదియప్పనాయకపీఠిలో 4-34 నంబరు గృహమునుండి ఏ. రాఘవయ్యగారు పంపిరి	1-8-0	
మొత్తము		23-3-0
మెట్టు మొత్తము		2222-8-0
ఇంతవరకు కొండ వెంకటప్పయ్యపంతులుగారికి పంపినది.		2052-0-0
పోగా నిల్వ	రు	170-8-0

హోం మెంబరు:—ప్రభుత్వోద్యోగులు అరీతిగా మెలంగిరని ఋజువు చేసినపక్షమున ప్రభుత్వమువారు అట్టి ఉద్యోగులపై చర్య గైకొందురు. ప్రభుత్వమువారు నిర్విపక్షపాతులవారిని ప్రచారముచేయ నిచ్చెదరు. కాని రాజద్రోహమును ప్రేరేపించుటకు మాత్రము అవకాశ మీయరు.

నివేదిక లిబర్టీస్ యూనియన్‌వారు ఎన్నికలు జరిగిన ప్రాంతములకువెళ్లి, ప్రజలకు హక్కులకు ఆటంకములు కలిగినవని నిర్ణయించిరి. వీరు పంపిన నివేదిక ప్రభుత్వమునకు చేరదా అని వి. యం. రామస్వామి మొదలియారుగారు ప్రశ్నింపగా, అట్టి నివేదిక తమకు చేరలేదని హోంమెంబరు సమాధానమిచ్చిరి. యూనియన్ పంపే నివేదికను విమర్శించుటకు తాము ఒప్పుకొందుమే కాని, ప్రభుత్వ నిర్ణయమునకు బదులు యూనియన్ నిర్ణయమును పాటించుటకు తాము అంగీకరింపమని హోంమెంబరు చెప్పిరి.

ఏనాదులు, ఎరుకలవాండ్రు

మెడ్యాల్లు జాతులక్రిందచేర్చబడవలెను

చిత్తూరుజిల్లా మెడ్యాలు జాతుల ఫెడరేషను కార్యదర్శి యస. ఎస్. తిరుమలయ్యగారు యిట్లు వ్రాయుచున్నారు.

తిరుపతి నవంబరు 24:—

చిత్తూరు జిల్లాలో ఏనాదులు, ఎరుకలవాండ్రు ప్రస్తుత మెట్టి స్థితియందున్నారో ఆలోచించినచో, యీ జాతులవారిని మేడ్యాల్లు జాతులక్రింద చేర్చకపోవుట పొరబాటని యిష్టపడైనను తెలిసికొని, యీ పొరబాటును వెంటనే సవరించవలసియున్నదని స్పష్టమగును ఈ బీద ప్రజలయందు సద్వర్తనము చాల అభివృద్ధి యైనప్పటికిని ప్రతి నేరమునకు వారిమీదనే ఆరోపణచేయుట వీరి గురదృష్టము. దొంగజాతుల నట్టిమను అవులలో నుంచుటయును, మరియు శాసనకర్తలును అధికారులును యీ జాతులవారి నిజస్థితిని తెలిసికొనక పోవుటయును, యింతకు కారణమైయున్న బి. సి. మన్న జాతులను దొంగతనమునకు గాను మేడ్యాల్లు జాతుల క్రింద చేర్చబడిన 83 జాతులతోబాటు యీ యేనాదులను, ఎరుకల వాండ్రును, సమానహక్కుల నిచ్చుట న్యాయము. దొంగజాతుల వారిని సన్మార్గమున పెట్టుటకే దొంగజాతుల చట్టము నిజముగ ఉద్దేశింపబడినదో, అగ్రదొక్కబడి యున్నట్టి యీ యేనాదులను, ఎరుకల వాండ్రును మేడ్యాల్లు జాతుల క్రింద చేర్చి, వీరి పిల్లలు మంచి పౌరశిక్షణము పొందుటకు సహాయపడ వలసినదని జిల్లా అధికారులకును, ప్రజాప్రముఖులకును విన్నవించుచున్నాను.

నేటి ప్రత్తిధర

బొంబాయి, డిసెంబరు 3:—

నేడు ప్రత్తిధర 219-12-0 తో ప్రారంభమయ్యెను.

బ్రోచి	ఏప్రియల్-మే (37)	219 8-0
ఉమ్రా	డిసెంబరు-జనవరి	199 12-0
,,	మార్చి	198-12-0
బెంగాలు	డిసెంబరు-జనవరి	161 0 0
,,	మార్చి	161-12-0

(ఆ. ప్రె)

భద్రాంధ్రమహాశయుల విజ్ఞప్తి

1932 నుల్లో ముహమ్మదీయ ప్రాబల్యత అధికంతరము ఏర్పడుపబడిన అఖిలభారత హరిజనసేవక సంఘమునకు శాఖగా ఆంధ్రరాష్ట్రీయ హరిజన సేవకసంఘ మేర్పరుపబడి అన్నిఆంధ్రజిల్లాలయందును, యుపశాఖలతో హరిజనోద్ధరణ అస్పృశ్యతానివారణల కొరకు గత సంవత్సరముల నుండియూ చేయుచున్న కృషి ఎల్లరకును విదితమే.

తూర్పుగోదావరి జిల్లాయందు గూడ జిల్లా హరిజన సేవకసంఘ మేర్పరుప బడి ప్రస్తుతము కాకినాడ యందొక బాలికా వసతి గృహము బాలురవసతిగృహము బాల్లేరువు నందొక బాలురవసతి గృహములను నిర్వహించుచు హరిజన బాల బాలికలకు విద్యార్థి వేతనములు మొదలగు సహాయముల పెక్కుచేయుచున్నది. సదరు సంఘకార్యదర్శి శ్రీయుతడాక్టరు చెలికాని రామారావుగారు హరిజనసేవ నధికతరము చేయుటకుగాను బర్మా ఆంధ్రసోదరుల సహాయమర్థించుటకు బర్మాదేశపు పర్యటనము జేయుచున్నారు.

గౌ॥ బర్మా ఆంధ్ర సోదరులందరును ఈ పవిత్రోద్యమము యెడ సానుభూతి జూపించి శ్రీరామారావుగారికి ఉదారముగా విరాళములొసంగి, సంఘకార్యక్రమము జయప్రదముగ జరుపుటకు సాయపడవలసిన కోరుచున్నాము. శ్రీ రామారావుగారి కార్యక్రమము వారచుట పత్రికలలో ప్రకటింపబడు. హరి ద్వారా పనులు చేయుటకు ద్రవ్యము సంజసోద్ధరణ కొంటకు మాత్రమే వినియోగింపబడును.

ఏలూరు, 11-11-36 ఇట్లు

కాశీనాథుని నాగేశ్వరరావు,
ఆంధ్రరాష్ట్రీయ హరిజనసేవక సంఘాధ్యక్షుడు.

మాగంటి బాపినీడు,
గౌరవ ప్రధాన కార్యదర్శి.

బయ్యా సూర్యనారాయణమూర్తి,
సహాయ కార్యదర్శి.

పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెస్‌సంఘం బెజవాడ

నోటీసు

ది 5-12-36 వ తేదీ శనివారం సాయంత్రం గం 4 లకు ఆంధ్రరత్న భవనమున పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘ సభ్యుల సాధారణ సమావేశము జరుగును గాన సభ్యులెల్లరు దయచేయ కోరుతాను.

చర్చనీయాంశములు

1. ఎశెంబ్లీ ఎన్నికల గురించి ఆలోచించుట.
2. జిల్లా ఖర్చులను ఆమోదించుట.
3. కార్యదర్శిచే ప్రకట పెట్టబడు యితర విషయములు.

పెద్దల వెంకటసుబ్బయ్య.
కార్యదర్శి,
ఆంధ్రరత్నభవనం, బెజవాడ నవంబరు 28.

మద్రాసు లేబరు యూనియను:—

ఈ యూనియనుయొక్క బహిరంగసభ యొకటి రేపు శుక్రవారం, 4వ తేదీన సాయంత్రం 5 గంటలకు 211 బి కేశవపిళ్లై పార్కులో (చూళైమిల్లున కెదురుగ) జరుగును. శ్రీయుత యస్. పకీరుస్వామి పిళ్లైగారు, మునిసిపలు కవున్సిలరు, అధ్యక్షత వహించెదరు. శ్రీయుతులు సి. రామానుజం, ఆర్. ఏ. రాజగోపాలనాయుడుగార్లు, మరికొందరు ఉపన్యసించెదరు.

అఖిలభారత కాంగ్రెసు సంఘము

—o:—

ఆంధ్ర రాష్ట్రమునుండి సభ్యులు కావలెనని కోరువారు

మద్రాసు, డిసెంబరు 3:—

ఆంధ్ర రాష్ట్రమునుండి అఖిలభారత కాంగ్రెసు సంఘమునకు 23 స్థానములు గలవు. వానికిగాను యీ క్రింది 58 మంది దరఖాస్తులు బంపిరి. ఎన్నికలు బెజవాడలో 6 వ తేదీ ఆదివారము జరుగునని కార్యదర్శి సాంబమూర్తిగారు తెల్పుచున్నారు:—

1. అన్నపూర్ణయ్య పద్దూరి, 2. అచ్చయ్యరావు 3. కమలాదేవి వేదాంతం, 4. కజిన్స ఇ. మార్గరేటు, 5. కాశేశ్వరరావు అయ్యదేవర, 6. కోటిరెడ్డి కె., 7. కోదండరామయ్య పుసులూరి, 8 కామేశ్వరరావు అన్నాప్రగడ, 9. గోపాలరెడ్డి బెజవాడ, 10. గోవిందాచారి అత్మకూరి, 11. గోపాలరావు కొవ్వలి, 12. చలపతిరావు ఎ. యస్., 13. చలపతి నేతి, 14. చంద్రమౌళి కల్లూరి, 15. జగన్నాథం చుండి, 16. జోగయ్యశాస్త్రి వడిలి, 17. తిరుమలరావు మొసలికంటి, 18. దేవకినందనరావు తాతా, 19. నాగేశ్వరరావు కాశీనాథుని, 20 నరసింహారావు కే. యల్., 21. నాగభూషణం చలసాని, 22. నారాయణ రామిసేని, 23. నారాయణ రాజు దండు, 24. ప్రకాశం టంగుటూరి, 25. పార్థసారథి పి., 26. పట్టాభి సీతారామయ్య భోగరాజు, 27. పల్లంరాజు మల్లిపూడి, 28. బాపినీడు మాగంటి, 29. భాస్యంశెట్టి పి. యస్. 30. బసవలింగయ్య దేవభక్తుని, 31. మండేశ్వర శర్మ తెబ్బాప్రగడ, 32, మాధవరావు పిడికిటి, 33. యజ్ఞ నారాయణ మల్లాడి, 34. రంగయ్యనాయుడు గద్దె, 35. రాజభూషణరావు బుద్ధిరాజు, 36. రాఘవయ్య వెన్నెలకంటి 37. లింగయ్య మండపాక, 38. రంగనాయకులు గోగినేని, 39. రంగయ్య మాలూరి, 40. రామకృష్ణ పరమహంస దూర్వాగుల, 41. లింగరాజు క్రొవ్విడి, 52 లక్ష్మీనరసింహం అయాచితుల, 43, వంకటరాజు మంతెన, 44. వెంకటప్పయ్య కొండ, 45. విశ్వేశ్వరరావు వల్లంకి, 46 వెంకటరావు కళా, 47. వరదాచారి కె. 48. వెంకట్రామయ్య చాగర్లమూడి, 49. శ్రీనివాసు చెట్టి కె., 50. సుబ్బరామయ్య భాగవతుల, 51. సాంబమూర్తి బులుసు, 52. సత్యనారాయణ అల్లూరి, 53. సుందరరాజయ్యంగారు యల్., 54. సుబ్బారావు సుబ్బలక్షేటి, 55 సుబ్బారావు కల్లూరి 56. సత్యనారాయణ మూర్తి తణికెళ్ళ, 57. సుబ్బారావు కరుణాకరం, 58. హనుమారెడ్డి గండవరపు గార్లు.

ఆంధ్ర ప్రావిన్షియలు కాంగ్రెసు పార్లమెంటరీ కమిటీ సమావేశము

ఈ నెల 7 వ తేదీ సోమవారమునాడు బెజవాడలో జరుగును

మద్రాసు, డిసెంబరు 3:—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు పార్లమెంటరీ సంఘసభ యీ నెల 7 వ తేదీ సోమవారమునాడు ఉదయమున బెజవాడలో జరుగును. మదరాసు శాసన సభకు ఆంధ్రరాష్ట్రమునుండి కాంగ్రెసు ప్రతినిధులుగా నిలువబడదగినవారి పేర్లను సెంట్రలు కమిటీవారికి తెలియచేయుటకే యీ సభజరుగును.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ సభ

ఈనెల 6 వ తేదీ ఆదివారము అచటనే ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘసభ జరుగును. కార్యసంఘ సభ్యులును కార్యనిర్వాహక సభ్యులును ఆసభలో ఎన్నుకొన బడుదురు. ఫయిజపూరు కాంగ్రెసు మహాసభలో ఆంధ్రదేశ ప్రతిపత్తి లుపపాదింపగోరిన తీర్మానములను గూర్చి అటుపిమ్మట నాలోచించ బడును. కావున నట్టి తీర్మానముల నుపపాదింప గోరువారు యీ నెల 6 వ తేదీనిగాని లోగాగాని ఉదయమున 8 గంటలకు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ కార్యదర్శికి తీర్మానముల ప్రతుల నందచేయ గోరెదను. అని కార్యదర్శి బులుసు సాంబమూర్తి గారు వ్రాసిరి.

కార్పొరేషను ఆరోగ్యప్రచారము

ఈ క్రింది కార్యక్రమము ననుసరించి మాజికులాంతరు సహాయముతో ఆరోగ్యవిషయిక ఉపన్యాసము లొసగబడును.

ఉత్తరరేంజి:— రేపు 4 వ తేదీ సాయంకాలము 6-15 గంటలకు "క్షయరోగము" కార్పొరేషను పాఠశాల సూర్యనారాయణచెట్టి వీధి, 1 వ డివిజను. "మహాచికము" వెంకటరామయ్యరువీధి, 12 వ డివిజను.

దక్షిణరేంజి:— "కలరా" అవధానం పాపయ్యరుతోట్టు, యస్. యస్. మార్కెట్టు దగ్గర, 17 వ డివిజను. "సూచికము" భజనకోయిల, వరసిద్ధి వినాయకరుకోయిలవీధి, గవిలయపురము, సెంటజార్జి కెతీడ్రయిరోడ్డు.

స్థానికవార్తలు

చెన్నపురియందు దీపములు వెలిగించు వేళ

రేపు 4 వ తేదీ సాయం. 6-10 గం.
5 వ తేదీ సాయం. 6-10 గం.

మద్రాసు కార్పొరేషను రేడియో సంగీతము

రేపు 4 వ తేదీ సాయంకాలము 4 గంటల నుండి 4 30 గంటలవరకు స్వర్ణవగరు కథ (పిల్లలకుగాను.)

సాయంకాలము 5 గంటలనుండి 7 గంటల వరకు శ్రీమతి ఆస్. యస్. లలితాబాయి శావణ్ణగారు (నేలము) - దక్షిణదేశపు సంగీతము (గాత్రము.)

5 వ తేదీ సాయంకాలము 5 గంటల నుండి 7 గంటలవరకు శ్రీ యస్. రాజగోపాలయ్యరుగారు - దక్షిణదేశపు సంగీతము (గాత్రము)

తమిళనాడు కాంగ్రెసు బహిరంగ సభ:— మదరాసు కాంగ్రెసు భవనమందు రేపు శుక్రవారము 4 వ తేది సాయంకాలము 6 గంటలకు బహిరంగ సభ యొకటి జరుగును శ్రీయుత యస్. సత్యమూర్తిగారు "మదరాసు గవర్నరుగారికి జబాబు" అను విషయము గూర్చి యుపన్యసించెదరు. శ్రీమతి రుక్మిణిలక్ష్మీపతి గారు అధ్యక్షత వహించెదరు.

వ్యాయామ ప్రదర్శనము:— దక్షిణ భారత వైశ్యసంఘము యాజమాన్యమున, గిడ్డంగి వీధి 1/99 గృహమందు, రేపు శుక్రవారము 4 వ తేదీ సాయంకాలము 6 గంటలకు శ్రీయుత టి. వి. కృష్ణస్వామిగారు వ్యాయామ ప్రదర్శనము గావించుచూ, "మాటల కంటె క్రియలు ముఖ్యము" అను విషయము గూర్చి యుపన్యసించెదరు. మల్లి యుద్ధము కూడ ప్రదర్శింపబడును అందరు వచ్చి చూడవచ్చును.

బాలిక హత్యచేయబడుట

మద్రాసు, డిశంబరు 3:—

మస్తానబీ అను పేరుగల ఆరేండ్ల బాలిక నిన్న సాయంకాలమున ఎలిఫెంటునేబుడ్గరవన్ను మురికినూడెయులో నొక గుడిసెయందు హత్యచేయబడియుండుట గాన్పించెను. బాలికయొక్క వెండియాభరణములు రెండు దొంగిలింపబడెను: నిన్న ఉదయమునుండి బాలిక గాన్పించకుండెను ఆ మెతండ్రి నిన్నసాయంకాలమున గాన్పించెను. పోలీసువారు విచారణచేయుచున్నారు. ఇంతవరకెవరిని అరెస్టు చేయలేదు.

రాకపోకలు

మదరాసు, డిసెంబరు 3:—

ఏ. జె. రెయిన్యాను, ఐ. సి. యస్ గారు త్రివేంద్రంనుండి నేడుదయము మదరాసుకు వచ్చి వెంటనే బొంబాయికి వెళ్లిరి. అచ్చటనుండి ఢిల్లీకి వెళ్లుదురు.

డి. బ., బి. వి. శ్రీనారాయణరావుగారు రిజిస్ట్రేషను శాఖ ఇన్‌స్పెక్టరు జనరలు, నేడు దయము మదరాసు విడిచి బళ్లారి వెళ్లిరి.

డి. వి. రావుగారు గవర్నమెంటు యింజనీరు నిన్న రాత్రి మదరాసు విడిచి వాని వెళ్లిరి.

బ్లంగారి విజయము

పారిశ్రామిక తగాదాలు నిర్బంధముగ పరిష్కరించ బడుటకు శాసనము చేయబడుట

పారిస్, డిసెంబరు 2:—

పారిశ్రామిక తగాదాలు ఉదయించిన పక్షమున మధ్యవర్తిత్వమును విధిగా నుంచుకొనుటకు ఏర్పాటు చేయుచున్న, కార్మిక బిల్లు ఫ్రెంచి పార్లమెంటులో నేడు ఆమోదించబడినది. ఆ బిల్లునకు అనుకూలముగ నాలుగు వందల ముప్పది ఎనిమిది మందియును, ప్రతికూలముగ వందముప్పది మందియును తమ సమ్మతుల నొసగిరి.

డిసెంబరు నెల 6 వ తేదీన గొప్ప పరిశ్రమములలోని కార్మికులు సమ్మెకట్టి తలపెట్టియుండుటవల్ల, వెంటనే యీ బిల్లునుగూర్చి చర్చించవలెనని పరిభవారిని బ్లంగారు కోరిరి. తగాదాపడిన వారు తమలో తామే యొక వినముగ ఆ తగాదాను పరిష్కరించుటకై తగాదా యుద్భవించిన ఆరుదినములవరకు ఆ బిల్లులో వ్యవధి యివ్వబడియున్నది. ఆ ఆరు రోజులలోగా ఆ తగాదా పరిష్కారముగాక పోయినచో మధ్యవర్తులు బోర్కుము కలుగజేసుకొందురు. (రా. అ. ప్రె)

...సు కార్పొరేషన్ సమావేశము

ప్రశ్నోత్తరములు

కార్పొరేషన్ ద్రవ్యమును అపహరించుట

మదరాసు, డిసెంబరు 2:—

కార్పొరేషన్ ద్రవ్యములో ఎంత అపహరించినది తెలుసుకొనుటకుగాను ఫ్రేజర్ అండ్ కంపెనీవారు కార్పొరేషన్ లెక్కలను పరిశీలించుచుండిరని యన్. రాజగోపాలాచారి గారికి సమాధానమిచ్చుచు కలెక్టరు చెప్పిరి. పరిశీలనవారు సూచించినరీతిగా వీరు రిపోర్టు తయారు చేయుచున్నారు.

ప్రశ్న:— ఫ్రేజర్ అండ్ రాస్ కంపెనీవారు తమరిపోర్టులో కార్పొరేషన్ ఉద్యోగులలో కొందరిచర్యలపట్ల తమ ఆక్షేపణలను తెలిపినట్లు వాస్తవమేనా? ఆ సంగతి నిజమైనచో ఆ ఉద్యోగులెవరు?

సమాధానము:— కార్పొరేషన్ ఉద్యోగుల చర్యలను ఆక్షేపించుటకు ఫ్రేజర్ అండ్ రాస్ కంపెనీవారికి అధికారము లేదు. వారికి తోచిన అభిప్రాయములను మాత్రము వెల్లడించిరి. అసిస్టెంటు రెవిన్యూఆఫీసరు, హెడ్ కాషియరు, కలెక్షన్ మేనేజరు, హెడ్ ఎకౌంటెంటు, రెవిన్యూఆఫీసరులు వారివారిపనులను సరిగా నిర్వర్తింపలేదని వీరు తమరిపోర్టులో స్పష్టపఱచిరి.

ప్రశ్న:—ఆట్టి లోపములు ఇకముందు జరుగకుండా ఏమిచేసిరి?

సమాధానము:— ప్రయివేటు చెక్కులను మార్చు పద్ధతి లేకుండా చేసిరి?

ప్రశ్న:—లోపములు చేసిన ఉద్యోగులపై ఎట్టిచర్యలను గైకొనిరి?

సమాధానము:— కోర్టు వ్యవహార మంతా పూర్తియైన తర్వాత చర్యలను గైకొందుము.

రాజగోపాలాచారి గారి ప్రశ్నకు సమాధానమిచ్చుచు నెల కొకసారి రెవిన్యూ మెంబరు లెక్కలను సరచూచుచుండిరని కమీషనరు చెప్పిరి.

అధికారకార్యక్రమము

పట్టణ నిర్మాణమునకై ఏర్పడిన సంఘమును రద్దుచేయవలసినదని ప్రభుత్వమునకు విన్నవింపవలసినదిగా సభవారు తీర్మానించిరి. బ్రాడు కాస్టింగు స్టూడియోలో గాయకులను ఎన్నుకొనుటకుగాను ఉపసంఘమును నియమింపవలెనని సభవారు ప్రభుత్వమునకు సిఫార్సు చేయుచు తీర్మానించిరి.

ఆఫీసు మెసెంజరుకారు డ్రైవర్లకు రు 10 ఆలెవెన్సు ఇదివరలో తీసివేసిరి. దీనిని మరల పునరుద్ధరింపవలసిన దని స్థాయిసంఘమువారు శిఫార్సు చేసిరి. జీతము తప్ప ఆలెవెన్సు పనికిరాదనియు ప్రజాహిత కార్యములకై వీలైనంతవరకు వైపాలనమూడ కూడపెట్టవలసి ఉన్నదనియు రాజగోపాలాచారి గారు కోరిరి. స్థాయిసంఘము వారి సిఫార్సును నిరాకరింపవలెనని కోరుచు వీరు సభలో ఉపపాదించిన తీర్మానమునకు సభవారు ఆమోదించిరి.

ఇంగ్లీషుజనమానులు రోడ్లకు మినహాయించిన స్థలములనుండి తమ స్థలములలోనికి ఎంత కలుపుకొన్నది తనిఖీ చేయుటకు ప్రత్యేక ఉద్యోగిని నియమింపవలెనని స్థాయిసంఘమువారు శిఫార్సు చేసిరి. ఈ పనిని ఓవర్‌సీర్ చేయవచ్చునని యు, ప్రత్యేక ఉద్యోగి అవసర మనియు సూచించుతీర్మానమును సభ వారు ఆమోదించిరి.

ఇంకా కొంత అధికారకార్యక్రమమును పూర్తి చేసినతరువాత సభను సేటికి చాలించిరి.

ఫోర్టు సెంటు జార్జి గెజెటు

1-12-36

స్పెషలు

శ్రీ. టి. యల్. ఆర్. చంద్రన్ ఐ. సి. యస్. గారు సెలవునుండి రాగానే తాత్కాలికముగ సహకార సంఘముల ఆడిటనలు జాయింటు రిజిస్ట్రారుగ నుండ నియమింపబడిరి.

రాజకీయశాఖ

హెచ్. ఆర్. ఉజిలి, ఐ. సి. యస్. గారు మద్రాసు శాసనసభయందు తన సభ్యత్వమునకు వొసగిన రాజీనామాను గవర్నరుగారు అంగీకరించిరి.

సి. హెచ్. మాస్టరుమన్ ఐ. సి. యస్. గారు మద్రాసు శాసనసభ్యుడుగ నామినేటు చేయబడిరి.

హోమ్‌డిపార్టుమెంటు

జే. అబ్దుల్ రహమాన్ ఖాన్ సాహేబుగారు పోలీసుడిప్యుటీసూపరింటెండెంటు మలబారుజిల్లా నుండి తాత్కాలికముగ గుంటూరుజిల్లా పోలీసు సూపరింటెండెంటుగనుండ నియమింపబడిరి.

రెవిన్యూశాఖ

ఇ. డి. ఫిలిప్‌గారు సెలవునుండి రాగానే కడప స్పెషలు డ్యూటీకి నియమింపబడిరి.

పబ్లికువర్కుల శాఖ

జి. యం. బారెట్‌గారు ఎగ్జిక్యుటివు ఇంజనీరు, ఖాయముగా ఒరిస్సా ప్రభుత్వపర్విసునకు యివ్వబడిరి.

అహమదాబాదు మిల్లు యజమానుల సంఘ మధ్యవర్తి అసిస్టెంటులో పరీక్షగారు రాజీనామా యొసగి. వీరి స్థానే కస్తూరిభాయి లాల్‌భాయి నిని నియమించిరి.

విడుదల కాబడిన ఖైదీల సహాయసంఘము

వార్షికోత్సవము

హానరబుల్ చార్లెస్ సాటరుగారి అధ్యక్షతక్రింద జరుగుట

మద్రాసు, నవంబరు 29:—

మదరాసు ప్రసిడెన్సీలో విడుదలచేయబడిన ఖయిదీల సహాయసంఘ వార్షికసభ మదరాసు గవర్నమెంటు కార్యనిర్వాహకసంఘ సభ్యులు హానరబుల్ సర్ చార్లెసు సాటరుగారి అధ్యక్షతక్రింద నిన్న సాయంకాలము విక్టోరియా పురమందిరమున జరిగినది. గవర్నరు ఎరస్కిను ప్రభువుగారు పంపిన సందేశమును ప్రారంభమున సాటరుగారు సభలో చదివిరి.

గవర్నరు సందేశము

1921 లో నీ సంఘము మదరాసులో ఏర్పరుప బడెను. అప్పటినుండి యీసంఘము మంచి సేవచేయుచున్నది. ప్రొబేషన్ ఫస్టు అపెండర్సు చట్టము త్వంలోనే ఆమోదింపబడును. అటు పిమ్మట సేవచేయుట కీసంఘమునకు అవకాశము లధికముగా లభింప గలవు. ఈ సంఘమునకు ధనమును ప్రజల సహాయమును గూడ చాల హెచ్చుగా లభించవలెను. పరోపకారమున కింతకంటె నుత్తమమగు నవకాశము మరేదియును లేదు గాన ప్రజాసేవానిరతులందరును సర్వవిధముల నీసంఘమునకు తోడ్పడగోరెదను. 1987వ సం॥న సంఘమునకు పని చాల అధికము కాగలదు." అని గవర్నరుగారు సందేశమునంపిరి.

సంఘము వారుచేసిన పని

గతవత్సరము నీ సంఘమువారు చేసిన పనిని ప్రభుత్వసంఘ సభ్యులలో నొకరగు జి. టి. బోసుగారు వివరించిరి. విడుదలచేయబడిన ఖయిదీలతో సంభాషించుట వారి న్యాయస్థాన సంబంధముగ సహాయముచేయుట వారుముంగుచేయవలసిన పనిని గూర్చి సలహా నిచ్చుట చెరసాలలలో నున్న ఖైదీలకు హితబోధ చేయుట మున్నగు పనులను నీ సంఘ సభ్యులుచేసిరి. మదరాసు చెరసాలలో నిరుకు 650 మంది ఖైదీలతో వీరి నీతిగా సంభాషించిరి. మొత్తము 900 మందికి వీరు సహాయము చేసిరి, చాలమందికి పనులను సమకూర్చిరి. తక్కినవారికి తాత్కాలిక ధరపహాయము చేసిరి. కొందరికి భోజనము పెట్టించిరి. ఇళ్లకు వెళ్లగోరువారికి రైలుఛార్జీల నిచ్చిరి. మదరాసులో నొక ఖైదీల గృహమును మండలములలో 12 గృహములను వీ రేర్పరచిరి పెల్లూరులో స్త్రీలకు ప్రత్యేకముగా నొక గృహమును వీ రేర్పరచిరి. రాష్ట్రీయ సంఘమునకు నిరుడు 10856 రూపాయిలు లభించినవి. దీనిలో 5000 దొరతనమువారి నిరుడు మొత్తము 8366 రూపాయిలు వ్యయమైనది. మండల సంఘములకు 8030 రూపాయలు లభించినవి. 11403 రూపాయిలు వ్యయమైనది. సంవత్సరాంతమున రాష్ట్రీయ సంఘమువద్ద లక్ష రూపాయిలు నిలవయుండెను." అని బోసుగారు తెలిపిరి.

తీర్మానము

"ఈ సంఘమునకు ప్రజ లధికముగా సహాయము చేయవలెను. చెరసాలలో కొంతకాలముండి విడుదలచేయబడినవారికి సంఘమువై కొపముకలుగుట సహజము. అట్టి స్థితిలోనివారికి ప్రజలధికముగా సహాయము చేయవలెను. క్రొత్తచట్టమువలన గొప్పమార్పు కలుగగలదు. క్రొత్తచట్టమువలన నేరములు చేసినవారికి చాలసదుపాయములు కలగగలవు" అను తీర్మానమును న్యాయమూర్తి పిళమాకెటుగారు రూపపాదించిరి.

దీనిని హెచ్. ఎం, వుడుగారు రనుకరించిరి. తీర్మానమును నిరేదికయుమగూడ నామోదింపబడెను.

ఉత్కళ కాంగ్రెసు

జయపురం సహాయము

జయపురం, నవంబరు 28:—

ఉత్కళ ప్రాంతీయ కాంగ్రెసు సభాపతి పండిత నీలకంఠదాసుగారు యీరోజు పట్టిజిల్లా కువచ్చి నిర్వాచన విషయమున సభలు జరిపిరి.

పండిత నీలకంఠదాసుగారు సమస్థానాధిపతులు జయపురం మహారాజావారిని కలుసుకొనిరి. మూడు నిర్వాచన మండలీలు కలిగియున్న 11000 చదరపుమైళ్ల రాజ్యమునకు వారు జమీందారులై యున్నారు. జయపురం మహారాజావారు పండిత నీలకంఠదాసుగారితో, తమరాజ్యపు ప్రజలు తమవోట్లు యావత్తు కాంగ్రెసు పార్టీవారికిగాని మరి ఏ పార్టీల వారికిగాని యివ్వటలో వారికి ఎటువంటి అభ్యంతరములేదు, రయితులు తమతమ విజాతి బుద్ధిబలముచే ఆలోచించి స్వాధీనముగా మరియుభయ భీకులులేకుండ వారియిష్టము వచ్చినవారికి వోట్లు యివ్వవచ్చును, మరియు వోట్లు యిచ్చుటలో ప్రజలకు ఎటువంటి ఆటంకములు నిర్బంధములు చేయకుండుటే వారి ఉద్దేశమని తెలియపర్చిరి. (ఇ. పి.)

ఉరవకొండఫిర్కా రైతులు నవంబరు 28-వ తేదీని మానుపాటి వెంకటస్వామిగారి అధ్యక్షతను కూడి తుంగభద్రా ప్రాజెక్టు అవసరమునుగూర్చియు, రైతుల కష్టములగూర్చియు, కొన్ని తీర్మానములుచేసి అధికారులకు పంపుకొనిరి.

ఘోర మరణము

తల్లి-ముగ్గురు కూతుళ్లు బావిలోబడి మరణించుట

(స్వకీయవిలేఖరి)

తిరుపతి, నవంబరు 3?:—

పాకాలా పోలీసుస్టేషనుకు చేరిన కల్లూరు, కంచరవారిపల్లెలో గడచిన ఆదివారము పగలు, భూవోజి రామయ్యగారి భార్య సుమారు 40 సంవత్సరముల సుబ్బక్క, రామయ్య కూతుళ్ళు 16 సంత్సరముల లక్ష్మక్క, 10 సంవత్సరముల నెమ్మ, 3 సంవత్సరముల వెంకటమ్మ వీరలు బావిలోపడి మరణించినట్లు బావిగట్టునిగాన తల్లి సోదరులతో యుండిన 6 సంవత్సరముల బాలిక తనతండ్రితో చెప్పినట్లు పోలీసువారికి తెలియవచ్చినది. పోలీసువారు పంచాయతీ చేసిరి. బావిలోపడి ఆత్మహత్యలు గావించుకొనిరని తీర్మానించిరి. శవములు డాక్టరుపరీక్షనిమిత్తం పీలేరు ఆస్పత్రికి పంపబడెను. పీలేరు డాక్టరు పరీక్షించి ఆత్మహత్య చేసుకొనిరనిసర్టిఫికెట్టులో తెలిపిరి. ఇంటి యజమానుడగు రామయ్య తన పెద్దకూతురిని తనయింటిలో నౌకరీచేయుచుండిన మరొక రామయ్యఅనువానికి యిచ్చి వివాహము చేయుటకు యిష్టపడనందున భార్య జగడమువేసి భర్త యింటిలోలేని సమయమున పిల్లలను పిలుచుకొని బావిలోపడి మరణించిరి.

రైల్వే పోలీసు బంట్రోతునని మోసగించ యత్నించినందుకు శిక్ష

దామల్‌చెర్వు మాడిగ రామయ్య 14 9-36 తేదీన తాను రైల్వే కానిస్టేబిలనన్నీ పులిచెర్ల సమీపమున కురుబా, గంగన్న, గౌడి కామన్నా చారి "వీరలు రైలు లైనుమీదాటినట్లున్నా వారలను చెరి రూ 5-0-0 లు అడిగినట్లున్నా యివ్వని ఎడలచార్జీ పెట్టులాగు తెలిపినాడని 28-11-36 తేదీన తిరుపతి సబ్ మాజిస్ట్రేటు మ-రా-శ్రీ కె. వి. సత్యనారాయణరావు బి ఏ గారు ఎదిరిపై తీర్పుచెరి. ఎదిరి ఇండియన్ పీనలు కోడ్ 170, 385 శెక్షలప్రకారం నేరమని నిర్ణయించి ఎదిరికి చెరి మూడుమాసములశిక్ష విధించిరి. ఎదిరి నేరము చేసినట్లు వప్పుకొనెను. విచారణ పాక్షుల అభిప్రాయములు అడుగగేను. హాకాల పోలీసువారు చార్జీ పెట్టిరి.

రైతురక్షణయాత్ర

గుడివాడ

(స్వకీయవిలేఖరి)

గుడివాడ, నవంబరు 29:—

దక్షిణభారత రైతుసంఘ కార్యదర్శియగు శ్రీయుత ఆచార్య రంగాగారి నిజ్ఞప్తి ననుసరించి రైతురక్షణయాత్రను సలుపుటకై నిన్నటిదినము గుడివాడ రివిన్యూడివిజనులోని చాలగ్రామముల నుండి పెక్కుమంది రైతులు విచ్చేసియుండిరి. వీరెల్లరు శ్రీయుత కామినేని వెంకటరత్నం చౌదరిగారి నాయకత్వమున సాయంకాలము డివిజనల్ ఆఫీసునకు వెడలి, డిప్యూటీకలెక్టరుగారికి రైతుల కనీసకోర్కెలను, అవసరములను బొందుపరచుచు తయారుచేయబడిన విజ్ఞాపనపత్రములను నందజేసిరి. వారియెద్దకు వెళ్లిన రాయబారవర్గమునందు శ్రీయుతులు సూరపనేని గోపాలకృష్ణయ్య (కృష్ణాజిల్లా రైతుసంఘ కార్యదర్శి) గుళ్లపల్లి రామబ్రహ్మం, కాజ బసవయ్య చౌదరి గారలను మరికొందరును యుండిరి. కలెక్టరు గారు వీరినెల్లరును నాదరించి వారికష్టనిష్ఠురములను శ్రద్ధతో నాలకించిరి. విజ్ఞాపనపత్రమును పైయధికారులకు బంపవలసినదిగ రైతుప్రతినిధులు గోరిరి. శ్రీయుత మిక్కిలినేని రామకోటయ్య చౌదరిగారు పెదముద్దాలి గ్రామరైతు సంఘము పక్షమున పలువురు రైతులచే సంతకములు జేయబడిన విజ్ఞాపనపత్రము నొకదానిని ప్రత్యేకము సమర్పించిరి.

ప్రస్తుత ఆర్థికగుస్థితిని దొలగించి, దుర్భర ఋణగ్రస్త భారమునుండి రైతును విమోచనము గావింప సమర్థమైనశాసనములను ప్రభుత్వము వారు ప్రవేశపెట్టవలెననియు ఎకరము వారీగా భూమిశిస్తును విధించు ప్రస్తుతపద్ధతిని దొలగించి, రైతుకు తనభూములనుండి సాలీనా లబ్ధమగు నికరఆదాయముపై, ఆదాయపు పన్నును విధించు పద్ధతిని అమలులోనికి దీసుకొనిరావలెననియు, కొత్తమాగాణిభూములపై విధింపబడుచున్న ఇన్ఫ్రాజన్ రుసుములను దీసివేయవలెననియు, మొన్నటితుపాను భీభత్సమునకు గురియైన గుంటూరు జిల్లాలోని ప్రాంతములందు భూమిశిస్తును పూర్తిగ రిమిచను నివ్వవలెననియు మరియు రైతు అనుగల యితరయిబ్బందులను దొలగింపవలెననియు విజ్ఞాపనపత్రమునందు గోరబడెను.

తప్పిపోయెను

బొబ్బిలి తాలూకా తెల్లాం గ్రామకాపురస్తులైన మంగు అప్పారావు (మిరాశీదారు) గారి కుమారుడు మంగు సుబ్బారావు అను 25 సం॥ల బ్రాహ్మణ యువకుడు, చామనిచాయ వాడు సుమారు 5 అ॥ల ఎత్తుగలవాడు. ఎర్రని ఖద్దరు చొక్కాయితో మతిస్థిమితములేక సుమారు 2 మాసములక్రిందట తప్పిపోయెను.

చాలా ప్రదేశముల భోగట్టా చేయడమైనది. వివరము తెలియలేదు. గాన భారత సోదరులు దయయుంచి భోగట్టా యీదినువ వారికి తెలిసిన అట్టివారికి బహుమాన మొసంగబడును.

యన్. నరసింహ్వామూర్తి.

తెల్లాం, బొబ్బిలిమీదుగా విశాఖ పట్నంజిల్లా,

అని వ్రాయవలయును.

అపూర్వ ధారణాశక్తి ప్రదర్శనము

వేదపండితుని అద్భుత ప్రజ్ఞ

(స్వకీయవిలేఖరి)

ఏలూరు, నవంబరు 30:—

తూర్పుగోదావరిజిల్లా అమలాపురం తాలూకా గంగలకుర్రుగ్రామ వాస్తవ్యులగు శ్రీయుత శ్రీపాద సుబ్రహ్మణ్య ఘనాపాఠీగారు ఈ పురమేతెంచియున్నసందర్భమున, వారి అద్భుత వేదపాండిత్యము, మేధాసంపన్నతను పౌరులు గమనింప నవకాశము గల్గుటకు పురప్రముఖులు నిన్న సాయంకాలము దివ్యజ్ఞానసమాజ భవనమందొక బహిరంగసభ నేర్పాటుచేసియుండిరి. శ్రీయుత చెన్నాప్రగడ భానుమూర్తిగారు అధ్యక్షత వహించిరి.

శ్రీ ఘనాపాఠీగారు మందు తమ నేత్రావధాన చాతుర్యమును ప్రదర్శించిరి.

అద్భుతవేదపాండితి అపూర్వధారణాశక్తి

అనంతరము శ్రీ ఘనాపాఠీగారు కృష్ణయజుర్వేదము 82 పన్నములలోనుగల వందలకొలది పనసలలో ఏపనసకైనను ప్రశ్న సంఖ్య పనస సంఖ్య జెప్పినంతమాత్రమున ఆపనసను ప్రారంభమునుండి తుదివరకు ఘనజెప్పుట, లేక చివర ప్రారంభించి పనసను తలక్రిందులుగా మొదటికి ఘనచెప్పుట జేసియుండిరి. దీనికే అనులోమ విలోమముగా ఘనచెప్పుట అనెడిది. ఇదేగాక యజుర్వేదములో ఏపనసలోనైనను, ఎన్ని అక్షరములున్నను, ఫలాని పనసలో ఇన్ని యవఅక్షరమేమియనిగాని, ఫలాని సంఖ్య పనసలలో ఫలాని అక్షరములుగాని, పన్నులుగాని ఎన్నియున్నవనిగాని మొదలగు విషయ ప్రశ్నలన్నింటికి తడబడకనక, అడిగినంతలే సమాధానములిచ్చియుండిరి.

శ్రీ ఘనాపాఠీగారి అపూర్వ ధారణాశక్తి సభికులకచ్చెరువు గొల్పెను.

పరీక్షానంతరము శ్రీ మున్నంగి శర్మగారు శ్రీ ఘనాపాఠీగారి అపూర్వమేధా సంపత్తి అద్భుతమయినదని జెప్పుచూ, సభికులందరికి కోరికపైన వారికి ప్రశస్తి పత్రిక నొసంగిరి.

అనంతర మధ్యక్షులుగూడ శ్రీ ఘనాపాఠీగారి మేధా సంపత్తిని ప్రశంశించి, ఇట్టి వారి వలనే భారతదేశోన్నత్యము నేటివరకునూ పూర్తిగా నాశనము గాకుండ యున్నదని నుడివిరి

శ్రీ ఘనాపాఠీగారికి సన్మానముజేయు ప్రయత్నములు జరుగుచున్నవి.

కీ॥ శే॥ రా. సా. ఎస్. రాఘవులు చెట్టిగారు

తిరువల్లూరు, నవంబరు 30:—

తిరువల్లూరు కాపురస్థులగు రా. సా. ఎస్. రాఘవులు చెట్టిగారు నేడుదయమున స్వగృహములో స్వర్గస్థులయిరని తెలుపుటకు విచారపడుచున్నాము. వీరివయస్సు 80 సంవత్సరములు. ప్రభుత్వోద్యోగమందు 42 సంవత్సరముల కాలము పనిచేసి, మిలిటరీ అక్కౌంట్సు డిప్యూటీ ఎగ్జామినరు పదవినుండి విరమించిరి. ఉద్యోగమునుండి విరమించినతరువాత యీ పట్టణములో ప్రజాహిత కార్యములందు పాల్గొనుచుండిరి. చెంచికోర్టు అధ్యక్షుడగను, ప్రభుత్వోద్యోగుల సంఘముయొక్క పోషకునిగను, హిందూబాలికా పాఠశాలయొక్క అధ్యక్షుడుగను, ఉండి ప్రజలందరిచేతను మిక్కిలి గౌరవింపబడుచుండిరి. వ్యాయామక్రీడలందు చాల ఆసక్తికలిగియుండి, వ్యాయామ పందెములను ప్రోత్సహించుచుండెడివారు. వీరి గౌరవార్థము పాఠశాలయును, క్లబ్బులును, నేడు మూయబడెను.

పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెసు సోషలిస్టు పార్టీ కార్యనిర్వాహక వర్గం 1 వ తేదీన తాడేపల్లి గూడెంలో సమావేశమై ఫెయిజుపూరు కాంగ్రెసుకు పండిత జవహర్లాలునే అధ్యక్షుడుగా సెన్సుకోవలెననియు బొబ్బిలి చర్యను నిరసించుచు బి ఎన్. రైల్వే కార్మికులు తమహక్కులనునిల్పుకొనుటకు చేయుచున్న ప్రయత్నము సభివందించుచు మరికొన్ని తీర్మానములను గావించిరి.

కీ॥ శే॥ దివాన్. జి. శంకరావు

సానుభూతిసభ

(స్వకీయవిలేఖరి)

కడప, నవంబరు 30:—

కీర్తిశేషులైన రావుసాహెబు గంగనపల్లె శంకరరావుగారి మరణమువలన, కడపజిల్లా ప్రజలకు కలిగిన సంతాపమును వెల్లడించుటకు (ఆదివారము) 29-11-36 సాయంకాలము 4 ఘంటలకు స్థానిక దివ్యజ్ఞాన సభాభవనమున సానుభూతిసభ రావుసాహెబు విరూరి పిచ్చయ్యగారు సమావేశపరిచిరి.

శ్రీయుత యస్. సర్వోత్తమరావు, బి. ఎ. ఎల్. టి (ఇదివరలో. కడప - మునిసిపలు హైస్కూలు హెడుమాస్టరువారు) వారిని యీ సమావేశమునకు అధ్యక్షులుగా నెన్నుకొనిరి గొప్ప పుర పౌరసభ జరిగినది.

శ్రీ॥ గౌ॥ బి॥ జనమంచి శేషాద్రి శర్మగారు ఉపన్యసించుచూ కీ॥ శే॥ జి. శంకరరావుపంతులుగారికి సంస్కృతాంధ్రములయందును, ఆంగ్లమునందును గల పాండిత్యము విశేషమును గూర్చియు, వారు లోకకల్యాణార్థము రచించిన సద్గ్రంథముల ప్రాశస్త్యమును గూర్చియు ఆ భక్తసత్తముని సనాతనదివ్యజ్ఞానపక్ష మతాచార పవిత్రజీవితమునుగూర్చియు మాచ్చటించిరి.

శ్రీయుతులు జె. కృష్ణమూర్తిరావు బి. ఎ. బి. యల్, రావుసాహెబు- వీరూరు పిచ్చయ్య (ప్లీడరు) రంగరావు నిప్పాణి మొదలగువారు వారి పవిత్రజీవితమునుగూర్చి నుపన్యసించిరి.

తీర్మానము

ఆధ్యాత్మవిద్యాప్రబోధకరమగు "భారతగీతాదర్పణము" రచించి ఆంధ్రలోకమున ఉత్తమస్థానమలంకరించి ప్రాకృతికరీరమునువీడి శ్రీ వైకుంఠమున కేగుట ఆంధ్రదేశమునకు తీరనికొఱతయని భావించి, విచారమును వెల్లడించుచూ, వారికుటుంబమునకు ఈ సభవారు తమసానుభూతిని తెలుపుచున్నారు. మరియు వారి ఆత్మశాంతికై శ్రీమన్నారాయణుని త్రికరణశుద్ధిగా ప్రార్థించుచున్నారు.

పైతీర్మానమును నుపపాదింపగా సభ్యులందరు లేచినిలువబడి ఏకగ్రీవముగా నంగీకరించుచు వారి ఆత్మశాంతికొఱకు భగవంతుని ప్రార్థించిరి.

తదనంతరము వీరిస్మరణార్థమవశ్యకతకై కీ॥ శే॥ శంకరావుగారు వ్రాసియుంచిన గ్రంథము ను అచ్చొత్తింప వలయు ద్రవ్యము సేకరించుటకై యొక కమిటిని ఏర్పాటుగావించిరి.

అధ్యక్షుని తుదిపలుకులతో సభ ముగిసెను.

మద్రాసు రాష్ట్రీయ 6 వ, యల్. ఐ. యం. కాన్ఫరెన్సు గుంటూరు

గుంటూరు, నవంబరు 27:—

మద్రాసు రాష్ట్రీయ ఆరవ యల్. ఐ. యం. కాన్ఫరెన్సు డిసెంబరు, ఆఖరువారములో జరుపుటకు, ఏర్పాటులు జరుగుచున్నవి. కాన్ఫరెన్సు సందర్భములో మూలికలు, తయారయిన ఔషధముల యొక్క ప్రదర్శనముకూడజరుగును.

వివిధప్రాంతములలో యున్న, యల్ యం. వైద్యులు, ఆహ్వానసంఘ సభ్యత్వ రుసు రు 5/-నూ, సాధారణ సభ్యత్వ రుసుము రు 2/- యున్నూ, సాధ్యమయినంత త్వరలో పంపి, కాన్ఫరెన్సు జయప్రదమగునటులు చేయగోరెదను

ఫార్మశీలవారునూ, మూలికా వ్యాపారులును ప్రదర్శనశాలయందు, గదియొకటికి రు 5/-చొప్పున దరఖాస్తులతోపాటు పంపి, ప్రదర్శనము జయప్రదమగునటులు చేయగోరెదను.

డా॥ తాడేపల్లి లక్ష్మీకాంతరావు,
సెక్రటరీ, యల్. ఐ. యం.
గుంటూరు జిల్లా యల్. ఐ. యం. సంఘం,
గుంటూరు.

నక్కపల్లిలో క్రొత్తసన్యాసయ్య శ్రేష్ఠిగారు క్రిందటి ఆదివారము తమతోటలో 300 మందికి బ్రాహ్మణులకు తదితరులకు సంతర్పణచేసిరి.

తక్కువ ఖరీదులో
నాణ్యమైన కెమేరాలు



"కోడక్సు"
జూనియర్
సిక్సు-16 & సిక్సు-20

ఇది యఫ్-7.7 లేక యఫ్ 6.3 అనాస్ టిగ్ షుట్ లెన్సులతో ఫిటింగుచేయబడినది. మనగగానున్నప్పుడు గూడ ఫోటోలను దీయవచ్చును. "కోడక్సు" జూనియర్ కెమేరాలు చేతిలో నిమిడి బాగుగా పని చేయును. కెమేరాను తెరచుటతోడనే లెన్సు, సరియైనచోటికి వచ్చును. ఫోకస్, షటర్ యేర్పాటులు చూపబడినవి. వ్యూఫైండర్ గూడ కలదు. మీ కోడక్ డీలరు ఈ కెమేరాలను సంతోషపూర్వముగాచూపును.

కోడక్ లిమిటెడ్.
(ఇంగ్లండులో యిన్‌కార్పొరేటు కాబడినది)

బొంబాయి - కలకత్తా - లాహోరు - మదరాసు.

పరీక్ష చేసి శ్రేష్ఠముగా
నెంచబడిన నాగళ్లు

దేశమందంతటను 3,00,000 లకు
పైగా అమ్మబడెను.

కిర్లాస్కార్
నాగళ్లు

పూర్తివివరములకు యీనిసువవారికి వ్రాయ
KIRLOSKAR BRO
బ్రాంచీ

ఆంధ్రదేశవార్తలు

అనకాపల్లి

పదవ ఆరోగ్యశిశువార మహోత్సవము

(స్వకీయవిలేఖరి)

అనకాపల్లి, నవంబరు 30:—

స్థానిక పురపాలక సంఘ ఆవరణయందు ఈ సంవత్సరము పదవ ఆరోగ్యశిశువార మహోత్సవము అతిజయప్రదముగ చక్కని ఏర్పాట్లతో జరిగెను.

భీమునిపట్టణము

కాంగ్రెసు ప్రచారము

(స్వకీయవిలేఖరి)

భీమునిపట్టణము, నవంబరు 30:—

29 వ తేదిని సాయంకాలము 6 గంటలకు గంటస్తంభ రుద్రద బహిరంగ సభ జరుపబడెను. విశాఖపట్టణము వాస్థవ్యులు డాక్టరు మల్లవరపు వెంకటకృష్ణారావు బి. యె. యం. బి. బి. ఎస్. గారు అధ్యక్షత వహించిరి. మల్లిమడుగుల జగన్నాథరావుగారు కార్మికోద్యమము గురించియు రాబోవు ఎలక్షనుల గురించియు గంభీరోపన్యాస మొసగిరి. విశాఖపట్టణము హార్బరు లేబరు యూనియను కార్యదర్శి నరసింహారావుగారు కార్మికులు తమకు గల వోటును కాంగ్రెసు అభ్యర్థికే ఇవ్వవలెని నొక్కి చెప్పిరి. జిల్లాలో నెహ్రూగారు గావించిన సంచారములో జరిగిన ఆసక్తిదాయక విషయములను గురించి విపులముగా అధ్యక్షులు చెప్పిరి. సభ రాత్రి 7 గంటలకు ముగిసెను.

కర్నూలు

కోల్సు టోర్నమెంట్సు

(స్వకీయవిలేఖరి)

కర్నూలు, నవంబరు 30:—

కడచిన 27-వ తేదిసాయంకాలము అనంతపురము సి. డి కాలేజివారికిని కర్నూలు స్పోర్టు హాకెట్సు బి. అను వారికిని హాకీపందెము జరిగెను. అనంతపురమువారు ఒక గోలుచేసి గెలిచిరి. రెండవవారు గోలు చేయలేదు.

28-11-36 ఉదయము ఆదవేని నిమ్‌బుల్ ఫీటు అను వారి ని, కర్నూలు వై. యం. సి. ఏ. అనువారికిని కాల్బంతిపందెము జరిగెను. ఆదవేనివారు నిల్ గోలులను కర్నూలువారు ఒక్క గోలును చేసిరి.

28-11-36 సాయంకాలము హాకీ పందెము నంద్యాల వై. యం. సి. సి. ఫారికిని, కర్నూలు క్రిస్టియన్సు అనువారికిని జరిగెను. చెరిఒక్కగోలు యగుటచే డ్రాన్ ఆయెను. దానిని మరల ఈ నెల ఉదయము ఆడిరి. కర్నూలువారు ఒక్క గోలుచేసిరి. నంద్యాలవారు నిల్ గోలుల చేసిరి.

30-11-36 ఉదయము కాల్బంతిపందెము వేని ఇలెవెన్ అనువారికిని కర్నూలు జిల్లా సంఘవారికిని జరిగెను. బోర్డుసిల్, ఆదవేని నిల్ గోలుల చేసిరి.

తెనాలి

శ్రీమతి ఇందిరానిలయ గ్రంథాలయ వార్షికోత్సవము

(స్వకీయవిలేఖరి)

తెనాలి, నవంబరు 30:—

తెనాలి తాలూకా మూల్పూరు గ్రామమున శ్రీమతి ఇందిరానిలయ గ్రంథాలయ వార్షికోత్సవము శ్రీయుత పడ్లమూడి కోటయ్యగారి బి. యె. బి. యల్. గారి అధ్యక్షతను 23-11-36వ తేదీన జరిగెను. శ్రీయుతులు పశుకుమల్లి వెంకటనరసింహారావు, కుమ్మల వెంకటామయ్య, మూల్పూరి లక్ష్మయ్య, సూర్య రాఘవయ్య చౌదరిగార్లు గ్రంథాల యావశ్యకతను గురించి ఉపన్యసించిరి.

రైతుసభ

దావులూరి గ్రామమున యుత మాదినేని శ్రీ సభ జరిగెను. యయ్య గారు

మదనపల్లి

థియసాఫికల్ కళాశాల పార్లమెంటు

(స్వకీయవిలేఖరి)

మదనపల్లి, డిసంబరు 1:—

నవంబరు 29వ తేది సాయంత్రము రెండు గంటలకు వసంతభవనమున కాలేజీ పార్లమెంటు సమావేశమాయెను. డా॥ డి. గురుమూర్తి ఎం. ఏ., గారు అధ్యక్షుడుగనుండి కార్యక్రమమును నిర్వహించిరి. కజిన్సు సతిగారును, మ-రా-రా-శ్రీ ఇ. యల్. సుబ్రహ్మణ్యం ఎం. ఏ., గారు నను అనేకమంది పురప్రముఖులును ప్రేక్షకులుగ విచ్చేసిరి.

పార్లమెంటునందు "రాడికల్సు" అనియు, "కన్‌సర్‌వేటివ్స్" అనియు రెండు భాగములుగ విభజింపబడి "రాడికల్స్" అధిక సంఖ్యాకులైనందున యీ పక్షమువారు ప్రభుత్వ కార్యములను చక్కబెట్టుటయందు బాధ్యత యీయబడెను.

కార్యక్రమము ననుసరించి విరుద్ధ పక్షమువారి ప్రధాన నాయకుడు నరసింహారెడ్డియు, మరి కొందరు సభ్యులు అతనికి విద్యాసంబంధమైనవియు, వ్యాపార సంబంధమైనవి, ఆర్థిక సంబంధమైనవి, రాజ్య సంబంధమైనవియు కొన్ని ప్రశ్నలను వేయగ, ఆయావిషయములకు సంబంధించిన మంత్రులు మిగుల చాకచక్యము గల్గి, జవాబులుచెప్పిరి. ముఖ్యముగ విద్యాశాఖమంత్రియగు శ్రీ॥ కె. వి. సుబ్బయ్యను బి. ఏ విద్యార్థిని ప్రశ్నలకు బహు చులకనగ యుత్తరములు జెప్పెను.

తదుపరి ప్రధానమంత్రియగు అల్లూరు రామరావు (ఇంటర్ మీడియేటు విద్యార్థి) జాతీయ పునర్నిర్మాణపు బిల్లును ప్రథమమున సభయందు జదివి దానిని చట్టముగ జేయవలయునని నొకగంభీరోపన్యాసము నిచ్చుచు, అట్టిబిల్లుభారతీయుల ఆధునిక చిక్కులను సరిదిద్దునదియు చెప్పి ప్రవేశపెట్టెను. తక్కిన శాఖల మంత్రులుకూడ యామోదించుచు యుపన్యాసములు గావించిరి.

విరుద్ధపక్షపు నాయకుడగు నరసింహారెడ్డి యను బి. ఏ. విద్యార్థి యీబిల్లును సంపూర్ణముగ ఖండింపక, అబిల్లునందుండు యంశములు, ఊహింపరానివనియు, కలలోని వార్తలవంటివనియు, మాటలాడుటకు పనికివచ్చునే గాని, కార్యభాగమున ప్రయోజనకారిగావనియు ముచ్చటింప, మరికొంద రనుకూల సభ్యులుకూడ సమర్థించిరి. అంతటితో నాటి కార్యక్రమము ముగిసెను.

సుమారు 4 ఘంటల కాలముచర్చలుజరిగెను.

కటకం

వ్యవసాయాభివృద్ధి ప్రయత్నములు

(స్వకీయవిలేఖరి)

కటకం, నవంబరు 30:—

ఒరిస్సాసర్కారు వ్యవసాయ యిలాఖావారు మేలయిన కర్షకవిద్యలను రైతులకు నేర్పుటకు చాల ప్రయత్నపడుచున్నారు. యిటీలల బాలసోరు పట్టణమునకు శిక్షకట్టుటకు వచ్చిన కొంత మంది జమీందారులను బస్సులలో సొమ్ములేక బాలియాసను చోటుండు సర్కారు ఆదర్శక పొలమునకు తీసికొనివెళ్లి యచ్చటి సంగతుల నన్నిటిని దెలియబరచిరి. ఆస్థలి యిప్పుడు కలకమునుంచి రెండుమైళ్లదూరంలో నుండే మరియొక పొలమునకు వారమునకు రెండుమారులు ప్రజలనుబస్సులలో డబ్బులేక తీసికొనివెళ్లుటకు ఏర్పాటులు జరుగుతున్నవి.

పడవల మరమ్మతు

ఒరిస్సాసర్కారు రిస్పరు రెవిన్యూ కమిషనరు, చీఫ్ యింజినీయరు, పోర్టుఆఫీసరు, ఒరిస్సా యింజినీయరింగ్ స్కూలు ప్రిన్సిపాలు వీరితో నొకకమిటీ నేర్పరచియున్నది. దాని యభిప్రాయ మేమన యిప్పుడు జోబ్రాయను కటకము దగ్గరనున్న స్థానమునందు జరుగు పడవల మరమ్మత్తు వగైరాపనులు యిక్కడనే చాందబలియను స్థలమునందు జరుపవచ్చునాయని విచారింపుట. జోబ్రాలో పనులన్నిటిని జరుపుటకు యిప్పుడు తగిన సౌకర్యములు లేవని తెలియవచ్చుచున్నది.

రాబోవు ఎన్నికలు

నిన్న కటకం ఆంధ్ర ఆసోసియేషను పరముగా నొక గొప్పసభ జరిగినది. శ్రీ గాది రంగారావుగా రధ్యక్షతను వహించి "రాబోవు ఎన్నికలు, ఒరిస్సాలోనుండు పార్టీలు" వీటినిగురించి యుపన్యసించిరి. తర్వాత కాంగ్రెసు అభ్యర్థులగు శ్రీ బి. చిత్తానందదాసు, శ్రీమతి శరళాదేవిగారలు "కాంగ్రెస్సు, దాని వాదములు" మొదలగువాటిని గురించి విశదముగా, సభ్యులకు దెలిపిరి. యిచ్చటి యాంధ్రులందరు కాంగ్రెస్సునకే వోటుల నిత్తురని ధైర్యముగా జెప్పవచ్చును.

కలవపాముల

బోర్డు ఎన్నికలు

ఈ గ్రామ పంచాయితీ ఉపసర్పంచుగా

ధం,

బాపట్ల

ఇంపీరియల్ బ్యాంకు బ్రాంచి తెరువబడుట

(స్వకీయవిలేఖరి)

బాపట్ల, డిసెంబరు 1:—

డిశంబరు 1 వ తేదినుండి యింపీరియల్ బ్యాంకు ఆఫ్ యిండియా బ్రాంచి ఆఫీసు ఒకటి బాపట్లలో నూతనముగా పెట్టినారు. బంగారునగలను తాకట్టు పుంచుకొని సరసమైన వడ్డీకి రు 25 మొదలు ఎంత మొత్తము నైనను అప్పు యిచ్చుచున్నారని తెలియుచున్నది.

బాపట్ల కో-ఆపరేటివు అర్బన్ బ్యాంకివారి సహాయం

మ॥ రా॥ రా॥ శ్రీ నెలగూడి సుబ్బారావు పంతులుగారు, (అడ్వకేటు) బాపట్లకో ఆపరేటివు అర్బన్ బ్యాంకు ప్రెసిడెంటు గాలివాన వల్ల నష్టపడియింటి మరమ్మతులకు గాని, తిరుగయిల్లు కట్టుకొనుటకుగాని చిక్కులలో నున్న సభ్యులకున్ను, క్రొత్తగా చేరు సభ్యులకును రు 200 మించకుండ పలీసు వడ్డీతో అనగ సంవత్సరములమీద వాయిదాలలో అప్పును చెల్లించుకొను సౌకర్యము కలుగచేసినటుల తెలియజేయుచున్నారు.

మచిలీపట్నం

తూ॥ కృ॥ జిల్లాకాంగ్రెసు సంఘము

(స్వకీయవిలేఖరి)

మచిలీపట్నం, డిసెంబరు 1:—

నిన్నటిరోజు సాయంత్రం 5 గంటలకు తూర్పుకృష్ణా జిల్లా కాంగ్రెసు సంఘ సభ్యుల సమావేశము శ్రీయుత కేతవరపు లక్ష్మీనరసింహారావు గారి యాజమాన్యము క్రింద జరిగెను.

గుడ్లవల్లేరు వాస్తవ్యులైనటువంటికీ, కాంగ్రెసు సేవచేయుచున్నటువంటి శ్రీ యు॥ వల్లభనేని వెంకటశేషయ్యగారు స్వర్గస్థులైనందుకు సభవారు చింతిల్లుచూ, వారి కుటుంబమునకు సానుభూతి తెలుపుచూ ఒక తీర్మానము గావించిరి.

వెంకటశేషయ్యగారు 1930 సంవత్సరములో శాసనోల్లంఘనము సందర్భమున జైలుకు వెళ్లి 6 మాసములు కఠినశిక్ష అనుభవించిరి. వీరు జైలులోనున్నప్పుడే, ఆహార సౌకర్యములు సరిగాలేనందువల్ల క్షయవ్యాధి అంకురించి, చివరకు మృత్యువాతబడిరి.

తిరునూకూరు మహారాజాగారు, తన సంస్థానములోనున్న అన్ని దేవళములు హిందువులలోనున్న అన్ని తరగతులవారికి ప్రవేశము ఇచ్చినందుకు వారిని అభినందిస్తూ ఇంకొక తీర్మానము చేయబడెను.

తూర్పు కృష్ణా జిల్లాబోర్డు ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులు వోటర్ల కెవరికిన్నీ లంచముల మూలమున వోట్లు సంపాదింపని విషయము లో కవిదితమై ప్రతికక్షివారిచేతనూ అంగీకరింపబడుటయు, కొనియాడబడుటయు యెంతయు సంతోషనీయమని ఈ సభవారు ఎంచుచూ అట్టి అభ్యర్థి, నీతి ప్రవర్తనను గూర్చి వారిని అభినందించుచు ఇంకొక తీర్మానము కూడా అంగీకరించబడెను.

షష్టిపూర్తి ఉత్సవము

శ్రీయుత రావుసాహెబు డాక్టరు వేమూరి రామకృష్ణారావు పంతులుగారి షష్టిపూర్తి మహోత్సవము నవంబరు 29 తేది ఆదివారం సాయంత్రం 5 గంటలకు మచిలీపట్నం బ్రహ్మసమాజ ఆవరణలో శ్రీయుత చిట్టా సుందరామయ్యగారి యధ్యక్షతక్రింద జరిగెను. రామకృష్ణారావుగారి మిత్రులు పరిచితులు, విద్యార్థులు పలుప్రదేశములనుండి వచ్చి పుత్సవములో పాల్గొనిరి. రామకృష్ణారావుగారి, శిష్యులు, అనురక్తులు ఆరాధకులు కలసి, పంతులుగారికి సన్మాన పత్రమొకటి సమర్పించిరి. సర్ ఆర్. వెంకటరత్నం నాయుడు ప్రార్థన సమాజమువారు ఇంకా పలువురు పుత్సవములో పాల్గొనలేనందుకు చింతిల్లుచు, శ్రీ పంతులుగారికి భగవంతుడు ఆయురారోగ్యైశ్వర్యములు ప్రసాదింపవలసిన దిగా ఆశీర్వదించుచూ వ్రాసిన లేఖలు చదువబడెను.

పలువురు, పంతులుగారికి ఖద్దరు ధోవతులు, శాలువలు, సమర్పించిరి. కొందరు, పుస్తకములు ఇచ్చిరి. శ్రీయుత, రామచంద్రరావు, గుడిపేటి సుబ్బయ్య, వీరభద్రరావు మున్నగువార్లు ఉపన్యసించిన తరువాత, కరతాళధ్వనులు చెలరేగుచుండ మేట్టూరి కృష్ణారావు పంతులుగా రుపన్యసించిరి.

కృష్ణారావు పంతులుగారు, రామకృష్ణారావుగారియొక్క గుణములనుగురించి మచ్చటిస్తూ, వారు వయాకరణిమునియు, నాన్‌కన్ ఫారమిస్టు యనియు, కవియనియు చిన్నతనమునందే వారికి భార్య చనిపోయినప్పటికి తిరిగి వివాహము చేసుకొనకుండా బ్రహ్మచర్య వ్రతము అవలంబించి, ఇటువంటి కాలములో విద్యార్థులందరికి మార్గదర్శులైరనియు, అనుస్థానము స్వల్పవిషయములలోకూడా చాలాపట్టుదల కలదనియు, నిరాడంబర జీవితము గడుపుచుండిరనియు, దాన ధర్మములుకూడా చేయుదురనియు మున్నగు సంగతులు తెలిపిరి.

రామకృష్ణారావుగారు ప్రత్యుత్తరము ఇచ్చిన తరువాత, సభ రాత్రి 9 గంటలకు సమాప్తి అయ్యెను. (స్వ. వి)

కవరంలో ఏలూరు అడ్వొకేటు సోమంచి కృష్ణమూర్తి క్రిందటినెల 29-వ తేదీని దివ్యజ్ఞాన సమాజమునుగూర్చి ఉపన్యసించిరి.

బరంపురం

ఎస్. పి. సి. ఏ. పశుసప్తాహము

(స్వకీయవిలేఖరి)

బరంపురం, నవంబరు 30.—

గంజాంజిల్లా జంతు హింసా నివారణసంఘము యాజమాన్యమున "జంతువులవారము" ఉత్సవములు నేడు 30 వ తేదీ నవంబరునుండి డిసెంబరు 6 వ తేదీవరకు జరుపుచున్నారు. నేడుసాయంకాలము 6-30 గంటలకు బరంపురం మ్యూనిసిపలు ఆఫీసు భవనము మేడపైని జరిగినప్రముఖుల్లు పౌరులుగల సభలో గంజాంజిల్లా కలెక్టరగు ఇ. ఆర్. ఉడ్ గారు ఎం. సి. ఐ. సి. ఈ ఉత్సవములు ప్రారంభమును జరిపిరి. గౌరవకార్యదర్శియగు రా. సా. మండా వెంకట అప్పారావు పంతులుగారు ఎస్. పి. సి. ఏ. గూర్చియు ఈ వారపు ఉత్సవముల ఆవశ్యకముగూర్చియు ఉపన్యాసమును చదివిరి. వెబరివారి అసిస్టంటు పర్జనగు వి. ఎస్. కుప్పస్వామి అయ్యరుగారు జి. ఎమ్. ఎ. సి. పశు సంపద అభివృద్ధిమార్గ ముగూర్చి శాస్త్రచర్చ చేసిరి.

క్రికెటు పోటీ ఆటలు

ఛత్రపురంలో:—శనివారం 28వ తేదీని ఛత్రపురం క్రికెటు క్లబ్బువారికిని బరంపురం క్రికెటు క్లబ్బువారికిని క్రొత్తగా బహిరంగపరుపబడిన ఛత్రపురం ఆటస్థలముపై క్రికెటు పోటీ జరిగెను. ఛత్రపురంవారే గెలిచిరి. వారు 5 వికెట్లు తీసి 76 పరుగులు హెచ్చు చేసిరి.

బరంపురంవారు మొదట ఆడిరి. మొత్తము అందరూ 76 పరుగులే చేయగలిగిరి. చంద్రరావుగారు 19, అనంతంగారు 17 హెచ్చు చేసినవారు.

కలిరుదాసుగారు 22 పరుగులకు 5 వికెట్లు తీసిరి. దుర్గంగారు 27 పరుగులకు 2 వికెట్లు తీసిరి. మంగు అతను 15 పరుగులకు 3 వికెట్లు తీసెను. శ్రీనివాసరావుగారు 11 పరుగులకు 1 వికెటు తీసిరి.

తరువాత ఆడిన ఛత్రపురంవారు 152 చేసిరి 5 వికెట్లు పోయినవి. బరంపురం జట్టుకు రెండింతలు సరిగా చేసిరి. మంగు అతను 62 పరుగులు (అందులో 4 బౌండరీలు), దుర్గంగారు 47 పరుగులు అధికముచేసినవారు.

యస్. వి రామదాసుగారు 21 పరుగులకు 2 వికెట్లు తీసిరి. అనంతంగారు 37 పరుగులకు 2 వికెట్లు తీసిరి. నరసింహంగారు 27 పరుగులకు 1 వికెటు తీసిరి.

బరంపురంలో ఆదివారము 29 తేదీని కటకము కంటైండు 11 గురకును గంజాం జెస్సీసు జట్టుకును బరంపురం బారకాసు మైదానమునాద క్రికెటు పోటీ ఆట జరిగెను. 8 డేరాలు వేయబడినవి. మహారాజులు, జమీందారులు, ఆంగ్లేయులు, ఉద్యోగులు, ప్రముఖులు, యువకులు వచ్చి దినమంతియు ఆటను చూచిరి. కటకములోని వివిధజట్టులనుండి ఏరితెచ్చిన 11 గురకు కెప్టెను ఎ. ఎస్. డబ్ల్యు డిక్సన్‌గారు ఎమ్. ఏ. ఐ. సి. యస్. ఒరిస్సా ప్రభుత్వపు ప్రధాన కార్యదర్శి, గంజాం జిల్లాలోని మంచి ఆటకాండ్రపంపిన జిప్సీకు నాయకుడు జిల్లా కలెక్టరు ఇ. ఆర్. వుడ్‌గారు ఒ. సి. యస్.

కటకమువారు మొదట ఆడి అందరూ మొత్తము 51 పరుగులమాత్రమే చేసిరి. ఇందు ఆఖరు ఆటకాండ్రను డిక్సనుగారును గుప్తయను వెంగాలీసవయువకుడును బాగుగా ఆడిరి. వారిద్దరును కలసి చేసినవి 23 పరుగులు. డిక్సనుగారు అవుటుకాక ఉండి 14 ను, గుప్తవిడిగా 15 ను, ఎస్ పట్నాయకుగారు 12 అధికముచేసినవారు

పర్లాకిమిడి బౌలరు రత్నంగారు 22 పరుగులకు 5 వికెట్లు తీసిరి కె. వి. నరసింహమ్మగారు 22 పరుగులకు 4 వికెట్లు తీసిరి. ఉద్ధవ పట్నాయకు (పర్లాకిమిడి) పరుగులు చేయనీయకయే 1 వికెటు తీసెను.

గంజాం జట్టువారు 1 వికెటుమాత్రమే గోల్పోయి కటకమువారి మొత్తము పరుగులకంటె అధికముచేసి దాటిపోయి 3 వికెట్ల నష్టమునకు 120 పరుగులు చేసి గెలుచుకొని ఆట నిలిపివేసిరి. ఇందు, పర్లాకిమిడి జట్టులోని రామానుజంగారు 57 పరుగులను, ఛత్రపురపు దుర్గంగారు 31 పరుగులును, కె. వి నరసింహంగారు అవుటు కాకుండాఉండి 23 పరుగులను అధికముగాచేసినవారు

దత్తుగారు, ఎస్. పట్నాయకుగారు, మంగు అతను ఒక్కొకరు ఒక్కవికెటు చొప్పున తీసిరి.

గంజాం జిప్సీసు 7 వికెట్లు 69 పరుగుల అధికముతో గెలుచుకొని రన్నాటు.

తరువాత సరదాకు ప్రాక్టీసుకు కటకము జట్టువారు మరల ఆడుట ప్రారంభించి 6 గురకు 64 పరుగులు చేసిరి. డాక్టరు రాయిగారు 29, మర్సంటు 19 అధికము చేసినవారు. ఇంతలో సూర్యాస్తమయముకాగా ఆటనాలించిరి.....

సాయంత్రము ఆటముగిసిన పిదప ఆటకాండ్రకు ఇరుజట్లకు కొందరు మిత్రులకును తేనీటి విందు జరిగెను.

శ్రీ ధన్వంతరీ జయంతి ఉత్సవము

కవిరాజ శ్రీ మధుసూదన శర్మగారి స్థానిక అమృతబిందు ఔషధాలయములో శ్రీ ధన్వంతరీ జయంత్యుత్సవము అతివైభవో పేతముగను జయప్రదముగను జరిగెను.

భట్లపెనుమర్రు పంచాయితీబోర్డు యెన్నికలు క్రిందటి ఆదివారం జరిగినవి. దేవినేని భీమయ్య, చలసాని వెంకటేశ్వర్లు ఈ వీరభద్రయ్య, యీ కంచయ్య, పోలవరపు నాగేశ్వరరావు, గొట్టిపాటి నాగభూషణం, భట్లపెనుమర్తి సుబ్బయ్య, చలసాని వెంకట్రాయుడు, వీరంకి రాఘవులు, అంజయ్య, రామయ్యగారలు యెన్నుకోబడిరి.

బెజవాడ

మోటారుబస్సు లైసెన్సు

(మా ప్రత్యేక విలేఖరి)

బెజవాడ, నవంబరు 30:—

కృష్ణాజిల్లాలో వున్న మోటారుబస్సులు నడుపుటకు జిల్లా అధికారులు కొన్ని బస్సులకు మాత్రమే పర్మిషను యిచ్చి అంతకన్న ఎక్కువ బస్సులకు లైసెన్సు ఇవ్వకుండిరి. అందువల్ల రోడ్డుమీద బస్సులలో ప్రయాణముచేయు ప్రయాణీకులు చాలా చోట్ల బస్సులలో చోటు చాలక నిలిచిపోవుచున్నారు. అందువల్ల యింకా ఎక్కువ బస్సులకు లైసెన్సుల నివ్వవలసినదిగా మహజరు అర్జీలు యిచ్చి రాయబారములు పంపుచున్నారు.

నెల్లూరు మునిసిపల్ మీటింగు

తిరువాన్‌కూరు మహారాజా గారిని అభినందించుట

(స్వకీయవిలేఖరి)

నెల్లూరు నవంబరు 29:—

నెల్లూరు మునిసిపల్ సామాన్య సభ నిన్న (28-11-36) సాయంకాలము శ్రీయుత ముంగమూరు విశ్వనాథరావు బి. ఎ. బి. యల్. గారి అధ్యక్షత క్రింద జరిగినది. ఆసభలో తిరువాన్‌కూరు మహారాజాగారు యిటీవల హిందువులందరికి దేవాలయప్రవేశము పసికిపచ్చునని ప్రకటించినందులకు శ్రీమహారాజాగారిని అభినందించు తీర్మానము ఏకగ్రీవముగ అంగీకరించిరి. ఈతీర్మానము తిరువాన్‌కూరి మహారాజాగారికి పంపవలసినదిగా తీర్మానించిరి.

గుంటూరు గాలివాన నిధికి 70 రూపాయలు పంపుట

నెల్లూరునకు ఎనిమిది మైళ్లదూరమున నున్న రేబాల గ్రామమున బాలకృష్ణ సమాజమువారు ప్రహ్లాద నాటకమునుప్రదర్శించిరి. ఆప్రదర్శనములో నెల్లూరు నాగరాజరావు హిరణ్యకశ్యపుడు పాత్రము ధరించెను. 120-0-0 నూట యిరువదిరూపాయలు వసూలు అయినది. ఖర్చులుపోను (50) రూపాయలు పోనుమిగిలిన 70 రూపాయలను గుంటూరు తుపాను నిధికి పంపిరి.

* * * *

నెల్లూరు జిల్లాబోర్డు మీటింగు

విభజనగూర్చి అధ్యక్షుని ప్రకటన

నెల్లూరు, నవంబరు 30:—

నెల్లూరు జిల్లాబోర్డుయొక్క కడపటిమీటింగు (28-11-36) సాయంకాలము మూడు గంటలకు శ్రీశ్రీ వెంకటగిరి కుమారరాజా సాహెబు (జిల్లాబోర్డు అధ్యక్షుడు)గారి ఆధిపత్యముక్రింద జిల్లాబోర్డు మెంబర్లు సమావేశమైరి. సభకుపూర్వము జిల్లాబోర్డు మెంబర్లును ప్రజలును చేరిరి.

అధ్యక్షుడు

శ్రీశ్రీ కుమారరాజాగారు కృతజ్ఞతను తెలుపుచు గత ఆరుసంవత్సరములుగా ఈ బోర్డు మెంబర్లు తమకు చేసినసహాయమును మరువజాలననిరి. స్థానిక సంస్థలలో యికరజిల్లాలలో ఎన్నికల విషయములో కలుగుచున్న వ్యక్తిమాణలు యీర్ష్యలు మున్నగునవి కలవని వినుచున్నను అట్టివి ఈజిల్లాలో లేనందులకు సంతోషము జెప్పిరి.

గత ఆరుసంవత్సరములుగా ఎన్నికలలో యే పార్టిలోనుండి వచ్చినను ఎన్నికలు అయినపిమ్మట అందరునుకలిసి ఏకీభవించుట ఆచారము అనిరి.

ఈ జిల్లాబోర్డును డిసెంబరునెల 1-వ తేదీనుండి రెండుగా విభజించినను మనమందరము ఒకజిల్లావారమని జ్ఞప్తియందు యుంచుకొనవలెననిరి.

దేశీయ మహాజనసభా డెలిగేట్ల ఎన్నికలు

(మా ప్రత్యేకవిలేఖరి)

బెజవాడ, నవంబరు 24:—

పశ్చిమ కృష్ణాజిల్లానుండి భారతదేశీయ మహాజనసభకు ఈ క్రిందివారు డెలిగేట్లుగా ఎన్నుకొనబడిరి.

బెజవాడటౌన్:—(1) అయ్యదేవర కాళేశ్వరరావు పంతులు, (2) మర్రుపిళ్లచిట్టి అనే అప్పలస్వామి, (3) కృష్ణివెంటి సుబ్బారావు, (4) జంధ్యాల పూర్ణయ్యశాస్త్రి, (5) ఇంటూరి వెంకటేశ్వరరావుగార్లు.

బెజవాడ తాలూకాకు:—(6) వంక సూరిశాస్త్రి, (7) పెదర్ల వెంకటసుబ్బయ్య, (8) కాట్రగడ్డ నారాయణరావుగార్లు

గన్నవరం తాలూకాకు:— (9) వెల్లంకి విశ్వేశ్వరరావు, (10) నూకల వీరరాఘవయ్య, (11) అయూచితుల లక్ష్మీనరసింహశర్మ, (12) అయూచితుల సీతారామస్వామిగార్లు

నందిగామ తాలూకాకు:—(13) జయంతిపురం రాజా, (14) రేబాల బుచ్చిరామయ్య శ్రేష్ఠి, (15) వట్టిసర్ల లక్ష్మయ్య, (16) పేట బాపయ్య గార్లు. (గంపలగూడెం)

పుంగనూరు జమీందారైతు

జస్టిస్‌పార్టీవారి ఆటంకముల

సోమలతోపులో సమావేశము

తీర్మానములు

(స్వకీయవిలేఖరి)

చిత్తూరు, నవంబరు 30

నిన్నటిదినము పుంగనూరు జమీనుకు సోమల యను గ్రామమున శ్రీయుత ఎం. అనకయన మయ్యంగార్ ఎం. ఎల్. ఏ. గారి ఆధ్వర్యమున పై జమీందారైతుల ప్రథమ సమావేశము జరిగినది. ఆ తరుణమున జిల్లాబోర్డు అధ్యక్షులు టి. ఎస్. రామకృష్ణారెడ్డిగారును, చిత్తూరు చి కొందరు న్యాయవాదులును సుమారు రెండువేలమంది జమీందారైతులున్ను వచ్చియుండిరి.

జస్టిసువారి ఆటంకము

పుంగనూరు సోమలత గ్రామమునందే జరుగవలయుండియు జస్టిస్‌పార్టీవారొనర్చిన యల్లరులవలన నాయారికి ప్రక్కననుండు తోపులో సమావేశము జరిగినది. అచ్చటనున్ను సమావేశము ప్రారంభించినది మొదలు సమావేశము జరుగకపోవునట్లు అనేక ధమలయిన యాటంకములను కలుగజేసిరి. ఇంతియకాక యనేకమంది మాలవార్లను పురికొల్పి యల్లరులను చేయునట్లు గావించిరి. పోలీసువారు రావలసినంత ప్రమేయము తటస్థించెను. పోలీసువారు వచ్చుచుండగనే వీరందరు తమంతట తామే పారిపోయిరి. అది మొదలు సమావేశము సక్రమముగ జరిగినది.

జమీనురైతుల కష్టములు

ప్రథమమున అరవ వెంకటరెడ్డిగారు జమీందారైతుల కష్టములనుగూర్చి అనగా, చెరువులు మరామత్తులు లేకయుండుట, దీనిచేత నంజిపైర్లు పండకపోవుట, అట్టి నంజిభూములయందు పుంజపైర్లుచేసినను, నంజిపైర్లు పన్నులనే విధించుట, అడవులలో పశువులను మేపించకూడదనుట, అట్లు మేపువార్లకు జాస్తిపన్నులను విధించుట, ఇట్టి యిబ్బందులవలన రైతులు ఋణగ్రస్తులై కష్టబడుచుండుట, మున్నగు బాధలనుగూర్చి యొక నివేదికను రైతులతరఫున జదివిరి.

ప్రారంభోపన్యాసము

పిమ్మట టి. ఎస్. రామకృష్ణారెడ్డిగారు తమ ప్రారంభోపన్యాసమున జమీందారైతుల కష్టములను తొలగించవలయునన్నచో ఎన్నేటులాంటి ఆట్టను సవరించవలయునవియు, నిందులకై జమీందారివారి కక్షిలోచేరినవారికి రాబోవు యెన్నికలయందు ఓట్లనియ్యక, కాంగ్రెస్‌వారికే ఓట్లనిచ్చి తమ ప్రతినిధులుగ పంపవలయునని.

అధ్యక్షోపన్యాసము

తదనంతరము అధ్యక్షులు తమ యుపన్యాసమున, జమీందారైతులకును జమీందార్లకును సామాన్య బాధ్యతను గలిగించినది కాంగ్రెసు సంస్థయే. కావున తమ ఓట్లను చక్కగ వినియోగించిన తమ దురవస్థలను తామే పరిహారము చేసికొనగలరనియు, కాంగ్రెసువారే వీదల ప్రతినిధులనియును, రైతులకు భోజనమునకును బట్టలకును నయి మిగిలినప్పుడే రైతులవద్దనుంచి పన్నులను వసూలు చేయవలయుననియు, ఒక్కొక గ్రామమునకును చుట్టు కొంత కంచప్రదేశమును నందరికి ప్రత్యేకించి యేర్పాటు చేయవలసినది యవసరమనియు, జమీందారివారి ప్రదేశములలో ల్యాండు మార్టిగేజ్ బ్యాంకును, డెట్టుకన్సిలియేషన్ బోర్డునున్ను స్థాపించి రైతులు ఋణములను నివారణ చేయవలయుననియును, వీని కన్నిటికిని రైతులు తమ ఓట్లను పరిశీలించి వినియోగించుటయే ముఖ్యకర్తవ్యమని తెలిపిరి.

అటుపై శ్రీయుతులు గుట్టపల్లె మునిస్వామి శెట్టిగారును, మదనపల్లె రామిరెడ్డిగారున్ను రైతుల కష్టములను గూర్చి యుపన్యసించిరి.

కడపట నీ క్రిందితీర్మానము లామోదింపబడినవి.

తీర్మానములు

జమీందారైతుల కష్టములను దొలగించుటకై జమీందారుప్రదేశములలోను, ల్యాండుమార్టిగేజి బాంకును పెట్టునట్లు ప్రభుత్వమువారిని కోరుట. రైతులకు ఋణములున్నచో వీరికి 5 ఎకరములు నంజభూమిన్ని, 6 ఎకరములు పుంజభూమియున్ను మిగిలించి మిగతభూములను అప్పులవార్లు దీనుకోబోవునట్లు యేర్పాటుచేయుట, శ్రీయుత రామిరెడ్డిగారి యాధిపత్యమున జమీందారైతుల కష్టములను దెలుపు నిమిత్తము తయారుచేయుటకు నొక కమిటీని యేర్పాటుచేయుట. ఈలాటి కొన్ని తీర్మానములు గావింపబడినవి. అధ్యక్షులకును, మిగతనాయకులకును, వందనోపచారంబు లర్పింపబడి సమావేశము పూర్తినొందెను.

అఖిల భారత చరఖా సంఘము

ఆంధ్ర శాఖ

ధ్రువపత్రమును రద్దుపరచుట

బందరు, నవంబరు 26:—

అఖిల భారత చరఖా సంఘ సర్టిఫైడ్ ఖాది భాండారు, తెనాలి, (భాండు శ్రీ పాలపర్తి రామకృష్ణయ్యగారు) వారి ధ్రువపత్రమును వారి కోరికపైన రద్దుపరచడమయినది.

వే. నారాయణమూర్తి, బి

కార్యదర్శి.

తమిళనాడు జిల్లాబోర్డు ఎన్నికలు

కాంగ్రెసు అభ్యర్థులకు అఖండ విజయము

తిలక్ ఘాటులో తమిళనాడు కాంగ్రెస్ నాయకుల ఉపన్యాసము

మదరాసు, డిసెంబరు 2:—

నిన్నసాయంకాలము తిలక్ ఘాటులో జరిగిన బహిరంగసభయందు తమిళనాడు కాంగ్రెసు నాయకులు పలువురు కాంగ్రెసుపట్ల తమిళనాడు ప్రజలకు గలఅభిమానమునుగూర్చి ఉపన్యసించిరి. సి. ఎస్. ముత్తురంగ మొదలియారుగారు సభకు అధ్యక్షత వహించిరి.

తంజావూరు జిల్లాబోర్డు ఎన్నికలలో కాంగ్రెసు విజయమునుగూర్చి భవరాఘవ అయ్యంగారు కొంతతడవు ముచ్చటించిరి. ఎన్నికలలో ఎక్కువ నేవచేసిన వేదరత్న పిళ్లెగారిని వీరు కొనియాడిరి. వచ్చేఅసెంబ్లీ కవున్సిలు ఎన్నికలలోగూడ తంజావూరుజిల్లా పౌరులు కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు నివ్వెదరని వీరు ఖండితముగా నమ్మిరి. జిల్లాలో కాంగ్రెసు పేరుచెప్పినచాలును. అభ్యర్థిగా ఎవరిని నిలువబెట్టినను సరే, ప్రజలు కాంగ్రెసు అభ్యర్థికి ఓటుచేయుటకు సిద్ధముగా నుండిరి. కాంగ్రెసు అభ్యర్థి బీదవాడైనను భాగ్యవంతుడైనను ఎన్నికలలో విజయము నిశ్చయము. కాంగ్రెసు అభ్యర్థికి ప్రత్యర్థిగా నిలుచువాడు ఎంత ధనికుడైనను లెక్కచేయక అపజయము పొందునని వీరు చెప్పిరి.

జస్టిసు పార్టీకి తంజావూరులో ఎక్కువ బలమున్నదని వాదింక. జిల్లాబోర్డు ఎన్నికలలో తంజావూరు జిల్లాలో కాంగ్రెసుకే విజయము చేకూరినది. దీనినిబట్టి మఱాఠా పతులకుగాని, జమీందారులకుగాని ప్రజలలో పలుకుబడి లేదని స్పష్టమగుచున్నదని సి. పి. సుబ్బయ్య (కోయంబత్తూరు) గారు సభవారికి విశదపఱచిరి. కాంగ్రెసు పట్ల ప్రజలకు అపరిమిత ఆదరణ యేర్పడినది. వచ్చే ఎన్నికలలో నూటికి నూరుమందికాంగ్రెసు అభ్యర్థులే విజయము గాంచెదరనుట కెట్టి సందేహము లేదని వీరు అభిప్రాయమును వెల్లడించిరి. మారు మూలలలోనున్న గ్రామస్థులకు గూడ కాంగ్రెసు దేశ స్వాతంత్ర్యమునకు పాటుపడు సంస్థ అని స్పష్టమైనది. వీరికి కాంగ్రెసు చేయుచున్న వివిధపనులు అంతగా తెలియవు. గాంధి మహాత్ముని పేరు బాగుగా తెలియును. ఖద్దరుగుడ్డ సంగతి తెలియును. ఎవరైనా వెళ్లి ఓటు అడిగితే గాంధి మహాత్మునికి ఓటు, ఖద్దరుగుడ్డను కట్టినవారికి ఓటు అని అంటారు. ఈ మధ్య కాంగ్రెసు అధ్యక్షుడగు పండిత జవహర్‌లాల్ నెహ్రూగారు తమిళనాడు పర్యటనము చేసినప్పుడు నిరుపేదలగు గ్రామస్థులు, కార్మికులు పండితుని దర్శనార్థము రాత్రి 2 గంటలప్పుడుగూడ వేచియుండిరి.

తర్వాతి సభలో ఉపన్యసించిన సుబ్రహ్మణ్యము (కోయంబత్తూరు) గారు గత 15 సంవత్సరాలు కాంగ్రెసు చేసిన త్యాగమును విశదపరచిరి. ఈ మధ్యజరిగిన ఎన్నికలలో కాంగ్రెసుకు విజయము చేకూరుటకు కారణము కాంగ్రెసుచేసిన త్యాగమే యని వీరు చెప్పిరి.

జాతీయ స్వాతంత్ర్యమునకు కాంగ్రెసు పెక్కు మార్గములను అవలంబించుచున్నదని హులసాయం యం యల్ సి (తిరుచునాపల్లి) గారు నుడివిరి. స్వాతంత్ర్యము లభించునంత వరకు కాంగ్రెసు పోరాటమును సాగించుచునే ఉండును. ఎన్నికలలో పాల్గొనుట కాంగ్రెసు అవలంభించుచున్న మార్గములలో ఒకటి. సంపూర్ణ స్వరాజ్యమును సంపాదించుటే కాంగ్రెసు ఆదర్శము. భారత జాతీయ స్వాతంత్ర్యమువలె పాటుపడుచుండిన కాంగ్రెసు మహాసంస్థకు దేశీయులందరు తమ ప్రోత్సాహ మొసంగ వలెనని వీరు విన్నవించిరి.

ప్రజలందరు హరిజన అభ్యర్థులకే సహాయము చేయవలెనని ఓబేదుల్లాగారు (వేలూరు) సభవారికి విన్నవించిరి.

ఉపసంహారము

చదువు కొన్నవారు అంతగా లేని గ్రామములలోనే కాంగ్రెసుకు అఖండ విజయము చేకూరినదని ముత్తురంగ మొదలియారుగారు సభవారికి విశద పఱచిరి. ఎన్ని ఆటంకములు వచ్చినను బీదవారగు కాంగ్రెసు అభ్యర్థులే తంజావూరు జిల్లాలో మిరాస్‌దారులను తెదతర అభ్యర్థులను ఓడించిరి. మంత్రివర్గమున మార్పు కల్గినను జిల్లాబోర్డులను విభజించినను కాంగ్రెసుకు విజయము తప్పలేదు. వచ్చే ఎన్నికలలో గూడ ప్రజలందరు కాంగ్రెసు అభ్యర్థులకే ఓటు చేయవలెననియు, జస్టిసు పార్టీ పేరునకు గూడ లేకుండా చేయవలెననియు ముత్తురంగ మొదలియారుగారు సభవారికి విన్నవించిరి. అంతట సభ ముగిసెను.

ఆంధ్ర హోమోపతికు ఫెడరేషను సమావేశము

ఈ ఫెడరేషను కార్యదర్శియగు డా॥ కే. రామశాస్త్రిగారు విశాఖపట్నమునుండి యిట్లు ప్రకటించుచున్నారు:—

ఆంధ్ర హోమోపతిక ఫెడరేషను యొక్క రెండవ వార్షికసమావేశము తణుకులో జనవరి 2, 3, తేదీలందు జరుగును. ఆంధ్రదేశము నుండియు, యితర భాగములనుండియు, హోమోపతిక వైద్యులందరు హాజరు కావోరెదను. ఉపన్యాసము నివ్వదలచువారు డిశంబరు 15 లోగా తెలియపరుప నోరెదను.

పంజాబులో ఎన్నికలసంరంభము

యూనియనిస్టులు దాదాపు 13 మంది పోటీలేకుండ నెన్నుకొనబడుట

లాహోరు, డిసెంబరు 1:—

నేడు పంజాబులో ఎన్నికల ప్రచారము తీవ్రముగా ప్రారంభమయ్యెను. అభ్యర్థిత్వముల నుపసంహరించుకొనదలచువారలు చేయుటకు నేడు కడపటిదినము లాహోరునందలి నియోజక వర్గము లన్నిటికిని తీవ్రమగు పోటీయున్నది. లాహోరు నగరములో కాంగ్రెస్ అభ్యర్థి యగు గోపీచందు భార్గవగారికిని హిందూ ఎలెక్షన్ బోర్డు అభ్యర్థియగు రాంజి వయ కపూరుగారికిని తీవ్రమగు పోటీయుండును. కాంగ్రెసు పక్షమున నిలుచుచున్న శ్రీమతి పార్వతీదేవిగారికిని, జాతీయ పార్టీ పక్షమున నిలుచుచున్న శశ్నో దేవిగారికిని హిందూస్త్రీల స్థానమునకు తీవ్రపోటీయుండును నగరమునందలి మహమ్మదీయ స్థానములకు రెండింటికి గూడ తీవ్రమగు పోటీ యుండును.

175 స్థానములలో 110 నియోజకవర్గములకు యూనియనిస్టు పార్టీవారు నిలుచుచున్నారు. వీరిలో పార్టినాయకుడగు సర్ సికందర్ హయత్ ఖాన్‌గారు, విద్యామంత్రి యగు సర్ మహబుద్దిన్ మొదలగువారు దాదాపు బ్రహ్మాండముగా పోటీలేకుండ నెన్నుకొనబడినట్లు తెలియుచున్నది.

హిందూ ఎలెక్షన్ బోర్డువారు 20 స్థానములకు పోటీచేయుచున్నారు. పార్టినాయకుడగు రాజా నరేంద్రనాథుగారును, మరియొకరును పార్టి పక్షమున పోటి లేకుండ ఎన్నుకొనబడిరి.

వెస్టు లాహోరు జనరల్ నియోజకవర్గములో హిందూ ఎలెక్షన్ బోర్డు పక్షమున నిలుచున్న డా. సర్ గోకులచంద్ నరాంగ్ (స్థానికస్వపరిపాలనశాఖామంత్రిగారికి బోటీగమన్గరుగ ఇండిపెండెంట్లు నిలుచున్నారు.

కాంగ్రెసువాదులు, నేమనలిస్టులు కలసి 84 గురు అభ్యర్థిత్వముల నుపసంహరించుకొనిరి.

పంజాబు విశ్వవిద్యాలయ స్థానములకు యిచ్చవరకు మంత్రిగానుండిన మనోహరలాల్‌గారు పోటీ లేకుండ నెన్నుకొనబడిరి. అస్పృశ్యతపరుల మహమ్మదీయ స్థానమునకు డా॥ సైఫుద్దీన్ కిచ్లూగారు స్వతంత్రముగా నిలుచుచున్నారు. ఇతిహాద్ మిల్లర్ పార్టి పక్షమున రాజాపేంద్రి వారగు డా॥ మహమ్మద్ ఆలమ్‌గారు నిలుచుచున్నారు. ఇండిపెండెంట్లు 40 మంది, ముస్లిమ్ లీగువారు 7 మందియై యున్నారు. (అ. ప్రె.)

ఒకేనేరమునకు

రెండుసార్లు విచారింపబడవచ్చునా

(ప్రధానన్యాయమూర్తి, న్యా॥ పాండురంగరావు కింగుగార్లు)

మదరాసు, డిశంబరు 2:—

ఒకమారు నిర్దోషియని కోర్టువారిచే తీర్పు చేయబడినపిదప, అదేనేరమునకు ముద్దాయిని తిరిగి విచారణకు పెట్టవచ్చునా యనువిషయమును గురించి, ప్రధానన్యాయమూర్తి న్యా॥ పాండురంగరావు, కింగుగార్లక "రిఫరెన్సు" లో తీర్పు చెప్పిరి. ఈ క్రిందిసందర్భములో పై "రిఫరెన్సు" విచారణకువచ్చెను. మెడికురిచి ఫిర్కా పూమాండివలసగ్రామమున కొన్ని ఆక్రమణలను విచారణ చేయుటకుగాను, రెవిన్యూఇన్‌స్పెక్టరు 9-9-35 న వెళ్లెను. అతనొక ఆక్రమణను కొలుచుచుండగా ముత్తుమాపన్ మారిమాపన్ అనువారువచ్చి అడ్డగించిరని దౌర్జన్యముచేసి తనవిధిని నిర్వర్తింపకుండ నిరోధించిరని ఈ రోడు స్టేషనరీ సబుమేస్ట్రేటుకోర్టులో ఇంపి. కో 353 సెక్షనుక్రిందఫిర్యాదుచేసెను. స్టేషనరీసబుమేస్ట్రేటుకేసును విచారణచేసి, ప్రాసిక్యూషను సాక్ష్యమునందు బుజువైన నేరము 185 ఇం పీ. కో. క్రిందకు వచ్చునని నిర్ణయించి, ఆనేరము క్రింద వాదింపవలసినదని ముద్దాయిలెలిపెను. ముద్దాయి నిర్దోషినని వాదించుచు, రెవిన్యూ ఇన్‌స్పెక్టరు యొక్క పైఅధికారినుండి ఫిర్యాదులేనిది 189 సెక్షను క్రింద నేరమును విచారణచేయుట కోర్టువారి కధికారములేదనియు, అట్టి ఫిర్యాదు లేదు గనుక కేసును కొట్టివేయవలెననియు ఆక్షేపింపబడెను. స్టేషనరీ సబుమేస్ట్రేటుగారి ఆక్షేపణ నంగీకరించి కేసును కొట్టివేయును ముద్దాయి నిర్దోషియని ప్రకటించి వదలివేసెను, పిమ్మట పోలీసువారదే నేరమునకు, రెవెన్యూఇన్‌స్పెక్టరు యొక్క పైఅధికారినుండి ఫిర్యాదుతో ముద్దాయిలపై నారోపించిరి. పెరుంబరై సబుడివిజనల్ మేస్ట్రేటు కోర్టులో నీకేసు విచారణకు వచ్చెను: ఇదే నేరమునకు ముద్దాయి ఒకమారు విచారణ చేయబడి నిర్దోషిగా ప్రకటింపబడెను గనుక, తిరిగి అదే కేసును పెట్టుట అశాస్త్రీయమని ముద్దాయి తరపున ఆక్షేపింపబడెను. మేస్ట్రేటు సదరు ఆక్షేపణను త్రోసివేసెను, దానిపై హైకోర్టులో రివిజను పిటిషను దాఖలు చేయబడెను. మొదటనిది న్యా॥ బరన్‌గారి యెదుట యెదుటకురాగా వారు ఫుల్ బెంచికి విచారణార్థము పంపిరి.

ఫుల్ బెంచివారు, మొదట స్టేషనరీ సబుమేస్ట్రేటు కోర్టులో జరిగిన విచారణ చెల్లదగినదిగాదనియు, సరియగు ఫిర్యాదు వున్నదాని విచారణ చేయుట కాతని కధికారము లేదనియు, సరియగు ఫిర్యాదులేకుండ గావింపబడిన విచారణగాని, అందలి తీర్పుగాని చెల్లదగినది గాదనియు నిర్ణయించును, సరియగు ఫిర్యాదుపై తిరిగి విచారణ జరపవచ్చునని తెలుపుచు రివిజను పిటిషనును త్రోసివేసిరి.

బెంగాల్ కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు

18 మంది రాజీనామాలు

బోర్డువారి చర్యకు అసమ్మతి

కలకత్తా డిసెంబరు 1:—

డా॥ ప్రఫుల్లచంద్ర ఘోషుగారును డా॥ ఇంద్ర నారాయణసేన్ గుప్తా గారును మరి 16 గురును బెంగాల్ రాష్ట్రీయ కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డుమండి రాజీనామాల నిచ్చినారు. జిల్లాకాంగ్రెస్ కమిటీల వారు సూచించిన అభ్యర్థులను బోర్డువారు నిరాకరించినందులకు అసమ్మతి దెల్పుచు వీరురాజీనామా నిచ్చినట్లు చెప్పబడుచున్నది. బెంగాల్ కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు వారి చర్యను కాంగ్రెస్ నేమనలిస్టు పార్టీ కార్యవర్గము వారు నిరసించుచు తీర్మానించిరి. ఇట్లుచేయుట పార్టీవారు గావింపనలచిన తోడ్పాటును నిరాకరించుట యగుచున్నదని తీర్మానము తెలుపుచున్నది. బోర్డువారు తమ నిర్ణయమును మార్చుకొని పార్టీఅభ్యర్థులకు స్థానమివ్వవలెనని తీర్మానము కోరుచున్నది.

(అ. ప్రెస్.)

జీవన్‌లాల్ గౌబగారు

కోర్టును ధిక్కరించిన నేరమునకు 6 నెలలు ఖైదు

లాహోరు, డిసెంబరు 1:—

పీపుల్స్ బ్యాంకు వ్యవహారమునకు చెందిన విచారణపై జీవన్‌లాల్ గౌబగారిని (లాల్ హాలిక్షన్‌లాల్‌గారి కుమారుడు) లాహోరు హైకోర్టుకు రప్పించిరి. గౌబగారిని బోను ఎక్కవలసినదని కోర్టువారు ఉత్తరవు చేసిరి. తాను చెప్పేసాక్ష్యమును మరొక నేరమున తనకు ప్రతికూలముగా తీర్పు చెప్పుటకు వినియోగించెదరని ఆక్షేపించిన గౌబగారు బోనెక్క నిరాకరించిరి. కోర్టును ధిక్కరించిన నేరమునకు కోర్టువారు 7 నెలలు ఖైదు విధించిరి. (యు. ప్రె)

అక్రమ వ్యాపారము

తగ్గించుటకు ప్రభుత్వమువారు కట్టుదిట్టములు చేయుట

క్రొత్తఢిల్లీ, డిసెంబరు 1:—

పుదుచ్చేరి, కరికాల్ నుండి బ్రిటిషు ఇండియాలోనికి అక్రమవ్యాపారస్థులు సరకును తెచ్చి విక్రయించుచున్నారు. ఇందు మూలమున ప్రభుత్వరాబడి తగ్గుచున్నది. ఈ సందర్భమున ప్రభుత్వమువారు విచారణ సలిపిరి. అక్రమ వ్యాపారము సాగకుండా ప్రభుత్వమువారు తగు కట్టుదిట్టములు చేయ నిశ్చయించిరి. కస్టమ్సు ఉద్యోగుల బలగము హెచ్చించెదరు. స్పెషల్ డిటెక్టివు ఉద్యోగులను నియమించెదరు వీరు రాత్రింబగళ్లు కాపలా కాయుచుందురు అక్రమ వ్యాపారులు వచ్చి కస్టమ్సు ఉద్యోగులపైబడి కొట్టకుండునటుల ఆయుధపాణులగు పోలీసువారిని కాపలాయుంచెదరు.

ఈ పనిని అంతా మదరాసు ఉప్పు ఆదాయపు కలెక్టరు చార్జియందుండును. ఈ ఉద్యోగమును తాత్కాలికముగా పునరుద్ధరించిరి.

(అ. ప్రె. స్పె)

మదరాసు సంస్థానములు

ఫెడరేషన్‌లో చేరుసమస్యను గూర్చిన సంప్రదింపులు

తిరువనంతపురము డిసెంబరు 1:—

తిరువాన్కూరు సంస్థానము అఖిలభారత ఫెడరేషనులో చేరు సమస్యలను గూర్చి సంస్థాన అధికారులు వైస్రాయి ప్రతినిధులతో సంప్రదించిరి. వీరి సంభాషణ నిన్నటిసాయంకాలముతో పూర్తియైనది.

తిరువాన్కూరు కొచ్చిన్ సమష్టి సంప్రదింపులు నేడు జరుగును డిసెంబరు 4 తేది మదల తిరువాన్కూరు సంప్రదింపులు ప్రారంభమగును.

బ్రిటిష్ ఇండియాలోని రాష్ట్రీయముల మాదిరి తిరువాన్కూరు కొచ్చిన్ సంస్థానములు భూమిపై స్థిరపడి అంతగా ఆధారపడవు. కస్టమ్సు పన్నుపై ఆధారపడును. అందుచే ఈ సంస్థానములు కొచ్చిన్ లేవు విషయమై ఎక్కువ పట్టుదల వహించుట సహజము. ఈ లేవుమూలమున వచ్చేరాబడి తమకే ఉంచుకొనవలెనని ఈ సంస్థానములు కోరును.

సంప్రదింపులలో పాల్గొనుటకుగానుకొచ్చిన్ దివాన్ సర్. ఆర్. కె. షణ్ముఖం సెట్టిగారు, ప్రధాన కార్యదర్శి టి. యన్. నారాయణ అయ్యంగారు, స్పెషల్ ఫెడరేషన్ ఆఫీసరు యన్. డి. వరదాచారిగార్లతోగూడ నిన్న తిరువనంతపురము చేరిరి.

కొచ్చిన్ సంస్థానము ఫెడరేషన్‌లో చేరు సమస్యనుగూర్చి కొచిన్ సంస్థాన అధికారులు, వైస్రాయి ప్రతినిధులు నేడు సంస్థాన అతిథిగృహమున సంప్రదించిరి. ముందుగా ఆర్థిక సమస్యనుగూర్చి చర్చించిరి. మిగతా సమస్యలను లేవు చర్చించెదరు. (అ. ప్రె)

కాంగ్రెసు అధ్యక్షుని లక్నో జిల్లా ప్రచారము

రయితులకు ఉద్బోధము

ప్రతిచోట అఖండమగు స్వాగతము

లక్నో, డిసెంబరు 1:—

కాంగ్రెసు మహాసభాధ్యక్షుడగు పండిత జవహర్‌లాల్ నెహ్రూగారు నేడు లక్నో జిల్లాలో నానేకస్థలములను దర్శించి అనేకసభలలో నుపన్యసించెను. లక్నోనగరమునందు ఆయన రయితు సభ లయినంటియం దుపన్యసించెను. ప్రతిచోట పండితునకు అఖండమగు స్వాగతమొసంగబడెను. జిల్లాకాంగ్రెసు కమిటి అధ్యక్షుడును, లక్నో జిల్లానుండి యు. పి. శాసనసభకు అభ్యర్థియునగు గోపీనాథశ్రీవత్సగారు పండితునివెంటనుండిరి. గ్రామ కాంగ్రెసుసంఘములవారు పండితునకు అహ్వానపత్రములు సమర్పించిరి.

నేటితో పండితుని సంయుక్తరాష్ట్ర పర్యటనము ముగిసెను. రాత్రి ఆయన అలహాబాదు వెళ్లుచున్నాడు. (యు. ప్రె)

కాంగ్రెస్ అధ్యక్షపదవి

గఫూరుఖాను, పటేలుగార్లు పోటీ మానుకొనుట

కాంగ్రెస్ కార్యదర్శి ప్రకటనము

అలహాబాదు, డిసెంబరు 1:—

ఫెయిజుపూరు కాంగ్రెస్ అధ్యక్షపదవికిఖాన్ అబ్దుల్ గఫూరుఖాన్‌గారు, సర్దార్ వల్లభభాయ్ పటేలుగారు పోటీ మానుకొనినట్లు కాంగ్రెస్ కార్యాలయమునకు తెలిపిరని కాంగ్రెస్ కార్యదర్శి తెలుపుచున్నారు. (యు. ప్రె.)

గాంధిమహాత్ముని జర్మనుశిష్యురాలు

అగాతా హారిసను కన్యగారు జర్మనినుండి వార్తావచ్చుట

వార్ధా, నవంబరు 30:—

జర్మనీ దేశస్థురాలును, మహాత్ముని శిష్యురాలునగు అగాతా హారిసను కన్యగారు యిచటికివచ్చిరి. నేటు జమునాలాలు బజాజుగారి భవనమున నీమె నివసించుచున్నది. ప్రతిరోజును ఉదయమున వార్ధామండి కాలినడకను నీమె మహాత్ముడు నివసించుచున్న సెగాను గ్రామమునకు వెళ్ళును. సాయంకాల మటనుండి మరల వార్ధా వచ్చును. (యు. ప్రె.)

రిజర్వుబ్యాంకు

సెంట్రల్‌బోర్డు సమావేశము

కలకత్తా, డిసెంబరు 1:—

రిజర్వుబ్యాంకు సెంట్రల్‌బోర్డు సమావేశము నేడు జరిగినది. సర్ జేమ్సుటైలరుగారు సభకు అధ్యక్షతవహించిరి. సర్ హోమిమెస్తాగారుతప్ప తక్కిన సభ్యులందరు హాజరైరి.

సికందర్ హయత్ ఖాన్‌గారిస్థానే బరోడా పారిశ్రామిక డైరెక్టరు మణిలాల్ బి. నానవతి గారిపేరును సభలో సూచించిరి.

సర్ వీన్ బోర్‌స్మిత్‌గారి స్థానే వేరొక సభ్యుని నియామకమునకు చెందిన సమస్యనుగూర్చి సభవారు నేడు చర్చింపక జూలైవరకు వాయిదా వేసిరి. అంతవరకు వీరు సెలవుమీద ఉన్నట్టు పరిగణించెదరు. (అ. ప్రె.)

ఫెడరల్‌కోర్టు ప్రధాన న్యాయమూర్తి

సర్ మారిస్ గయర్‌గారిని నియమించు

క్రొత్తఢిల్లీ, డిసెంబరు 1:—

ఇండియా ఫెడరల్ కోర్టు 1937 సం॥ అక్టోబరు 1 తేదినుండి ప్రారంభమగును. సర్ మారిస్ గయర్‌గారిని ప్రథమ ప్రధాన న్యాయమూర్తిగా నియమించుటకు సార్వభౌముడు ఆమోదించిరి. ఫెడరల్ కోర్టు నిర్మాణమునకు అనుకూలించు యేర్పాటులను చేయుటకుగాను ప్రధాన న్యాయమూర్తి నియుక్తుడుగా సర్ మారిస్ గయర్ గారు వచ్చే జనవరినెల భారతదేశమునకువచ్చి మూడు నెలలు పనిచేయుదురు. (అ. ప్రె.)

మాంబళములో నూతన హిందీతరగతి

ప్రారంభకులకుగాను నూతన హిందీతరగతి రాబోవు శుక్రవారము సాయం 6-30 గం. త్యాగరాజనగరు తణికాచలంచెట్టి రోడుయందలి హిందీ ప్రచారసభ భవనమున ప్రారంభింపబడును. జాతీయభాషయగు హిందీని నేర్చుకొన అభిలాష గల మాంబళము నివాసులందరు యీ అవకాశమును వైకొన ప్రార్థితులు.

రాజకీయ ప్రజాప్రతినిధి ప్రభుత్వము

మాంచెస్టరుపత్రికా వ్యాఖ్య

స్త్రీలసమస్యలకు, హరిజనసమస్యలకు ప్రాముఖ్యము

లండన్, డిసెంబరు 1:—

"రాజకీయ ప్రజాప్రతినిధిప్రభుత్వ ప్రారంభము" శీర్షికక్రింద మాంచెస్టరుగార్డియను సంపాదకీయవ్యాసము వ్రాయుచు 'భారతదేశములో స్త్రీలకు ఉన్నత స్థానము చేకూరినట్లు స్పష్టమగుచున్నది' అని నుడువుచున్నది. స్త్రీల సహాయమునకై అన్నిపార్టీలవారును ప్రాకులాడుచు తమ్మెన్నుకొనుచో నట్లుచేసెదము, యిట్లుచేసెదము అని వాగ్దానములు చేయుచున్నారు. స్త్రీల నాయకులు తమ మతములపై యే పార్టీకిగాని సాయము చేయవచ్చును. ఇప్పుడుస్త్రీలనిమయమై అంత శ్రద్ధ వైకొనబడకుండినచో దాసికి బదులు హరిజనులు రాజకీయ సాంఘికవ్యవహారములలో వైకొనుచున్న శ్రద్ధ విపరీతముగా పెరిగిపోయినది. హరిజనుల నాయకులు ఉపద్రవకారులుగా తలంపబడుట లేదు. ప్రజాప్రతినిధి ప్రభుత్వమునకు పద్నాలుగు స్థితిగతులలో సాంఘిక విషయములకు సంబంధించిన శాసనములు చర్చింపబడనున్నవి గనుక స్వరాజ్యమువలన తారుమారుగస్థితిగతులలో నిమ్నజాతులభయము కంటె ఆశయోత్కృష్టగా కలిగియుండదగునురు దేశములో ప్రజాప్రతినిధిప్రభుత్వ భావములు పెరిగిపోవుటవలనను, పార్టీకట్టుబాటులు యెక్కువగుటవలనను, వోట్లకొరకు వివిధపార్టీలవారును అహమహమికలు జూపుచుండుటవలనను పూర్వపాక్కులన్నియు హేతువాదము మీదగాని, బలముమీదగాని, ధైర్యముమీదగాని ఆధారపడనట్టి పూర్వపాక్కులన్నియు, శిథిలమగు స్థితి కలదుచున్నది. వర్ణాధిక్యతను కోరువారి ప్రాబల్య మిప్పటికే చాల తగ్గిపోయినది. నిమ్నజాతులు దేవాలయములలో ప్రవేశింపవచ్చునని యిటీవల తిరువాన్కూరు మహారాజుగారు గావించిన ప్రకటనమునకు కారణభూతమైనవాడు ఆవేశపూరితుడగు సంఘ సంస్కర్తకాడు. సూక్ష్మబుద్ధియు అనుభవమును కల బ్రాహ్మణ రాజనీతివిశారదుడగు సర్ సి. పి. రామస్వామి అయ్యరు అని పత్రిక వ్రాయుచున్నది. (రూటరు.)

క్రిస్టల్ రాజభవనము

రూపుమాయుట

లండన్, డిసెంబరు 1:—

క్రిస్టల్ రాజనగరు కాలిపోయినందుచేత, శిథిలమును చల్లార్చుటకై నేటిఉదయమున ఎనిమిదిగంటలప్పుడు ఇరుదిఫైర్ ఇంజిలును, వందమంది అగ్నిని చల్లార్చుదళమునకు చెందినవారును ఇంకను పనిచేయుచునే యుండిరి. పదునాలుగువందలఅడుగుల నిడివిగల ఆ రాజభవనము నిర్మూలమైపోగా, మిగిలినది కరిగిన గ్లాసులు, వంకర టింకర లైపోయిన లోహపు సామానులు మాత్రమై యున్నవి ఆ రాజనగరులో నుండిన నాటకశాల, ఉద్దేశలు జరుగు మందిరము, ఇతర మందిరములు, గుర్తులేకుండపోయినవి. ఆ నాటకశాలయందుండిన, తొమ్మిదివేల పౌరులు విలువగల సంగీతపు పెట్టెయొక్క రూపు అపరూపమైపోయినది. (రూటర్సు)

జర్మని కఠిన శాసనములు

బర్లిన్, డిసెంబరు 1:—

జర్మనీ దేశముయొక్క ఆర్థిక సౌభాగ్యము చెక్కు చెదరకుండ నుండజేయుటకై, ఉద్రేక కరమగు ఉత్తరవులను మంత్రివర్గము చాటెను. ఆస్తులను రహస్యముగ జర్మనీ దేశమునుండి దాటవేయువారు పట్టుబడినను, లేక విదేశములందు తమ ఆస్తులను భద్రపరచుకొని యుండునట్లు కనుగొనబడినను, అట్టివారికెల్ల ఉరిశిక్ష విధించబడునని యీ ఉత్తరవు తెలుపుచున్నది.

హిట్లర్ యువకుల దళము ప్రభుత్వ పటాలమునందొక భాగముగ చేర్చుకొనబడెను. జర్మనీలోయున్న యువకులందరును విధిగా ఆయువకుల దళములో చేరవలసినట్లు మంత్రి వర్గము మరి యొక్క శాసనమును గూడ చేసిరి. (రూటర్సు)

మాలిసన్‌గారు

ప్రయాణమును సాగించుచుండుట

బ్రోకన్‌హిల్ డిసెంబరు 1:—

మాలిసన్ గారు నేటి సాయంకాలమున 5గంటలపుడు యిచ్చటికి వచ్చిచేరిరి.

ముందువార్త

కిసుంపు, డిసెంబరు 1:—

మాలిసన్ గారు నేడుదయమున 9-40 గంటలపుడు యిచ్చటనుండి బయలుదేరి వెళ్లిరి.

తిరుగుప్రయాణపు రికార్డును తలపెట్టలేదనుట

నెయిరోబీ, డిసెంబరు 1:—

ఇంగ్లాండుకు తిరిగిపోవులలో ఏర్పడియున్న రికార్డును మించవలెనని యుంచిన కోర్కెను నిడెనాడుటకు కిసుంపులో నుండగా మాలిసన్ గారు నిశ్చయించిరి. (రూటర్సు.)

అమెరికాశాంతిమహాసభ

రూజ్‌వెల్టుగారి గంభీరోపన్యాసము

శాంతిరక్షణ కగుచున్న ఖర్చునకన్న యుద్ధమునకగు ఖర్చు తక్కువయని ప్రజలు మోసగింపబడుచున్నారనుట

బూయనోస్ ఎయిరీస్ డిసెంబరు 1:—

అమెరికా శాంతి మహాసభకు రూజ్‌వెల్టుగారు ప్రారంభోత్సవమును జరుపుచు ప్రాతస్వర్గలతోను క్రొత్త సిద్ధాంతములతోను చిన్నాభిన్నములైయున్న ప్రాత ప్రపంచమును క్రొత్త ప్రపంచములోని రిపబ్లికులు మహా విపత్తునుండి రక్షింపగలిగియున్నవనిరి. ప్రపంచమందలి సామాన్య ప్రజలందరును శాంతితో జీవిత యాత్ర నడుపవలెననియే కోరుచున్నారని రూజ్‌వెల్టుగారు దృఢముగపలికిరి. కాని కష్టసాధ్యమగు ప్రయత్నములయినచేగాని శాంతి లభ్యపడనట్లులేదనియు గూడ నడిచెను. పరాజయమునొందిన వారిపై ఖరిని మన మంగీకరింపజాలము అని రూజ్‌వెల్టుగారు ఘంటాపథముగనుడివిరి. మిలిటరీ తత్వము ఆయుధనిర్మాణములపోటీ, ఇతరఇబ్బందులనుయుద్ధము జేరియే చక్కబెట్టుకొన వలెననెడి ప్రయత్నములను అమెరికా అధ్యక్షుడగు రూజ్‌వెల్టుగారు నిరశించిరి. వాణిజ్య నిరోధములు కల్పించుటను ఖండించిరి ఈ నిరోధములే యుద్ధమునకు మూలకారణము లనిరి. ఆ నిరోధపు విధానమువల్ల జీవిత పద్ధతులు క్షీణించుచున్నవనియు, ఆయుధ నిర్మాణ పోటీల్ల ప్రజాభ్యుదయ ఆశయములెల్ల నేలగలియుచున్నవనియు శాంతి స్థాపనమునకగు ఖర్చుకన్న యుద్ధమునకగు ఖర్చు చాల తక్కువయని ప్రజలను మోసగించుట సోచనీయమనియు రూజ్‌వెల్టుగారు చెప్పిరి. తమలో తాము కలహించుచు ప్రజాపాలనా ప్రభుత్వములను బలపరచుటచేత, క్రొత్త ప్రపంచములోని రిపబ్లికు లెల్లతమ ఉపగ్రహమును జూపి ప్రాత ప్రపంచమును తోడ్పడగలిగియున్నవని అమెరికను అధ్యక్షుడు నుడివెను. రాజ్యకాంక్ష, యుద్ధవ్యామోహములచే పురికొల్పబడి ఎవరైనను దండెత్తి వచ్చుటకు ప్రయత్నించిన పక్షమున మనమెల్లరు ఏకీభవించుచేతను, యుద్ధమునకు దారి జూపగల స్థితులు మనసరిహద్దులలోపల పొడమకుండునట్లుచేయుట చేతను, వారిని యుద్ధప్రయత్నమునుండి విరమింపచేయ గలుగుదుము. సాంఘిక, రాజకీయ న్యాయము ఏ రాజ్యములలోనైన లభించనపుడు ఆందోళనకు కారణమగు చున్నదని రూజ్‌వెల్టుగారు చెప్పిరి. (రూ. అ. స్పె)

ఆర్కేడీస్ స్టీమరు

పోరుగాలివల్ల యిబ్బందికలుగుట

లండన్, డిసెంబరు 1:—

23500 టన్నుల బరువుగల ఓరియంట్ స్టీమరు, ఆర్కేడీస్, బారోఇన్‌ఫర్నీసువద్ద నూడగా పోరుగాలివల్ల కొంత యిబ్బంది కలిగెను. లివర్పూల్ నుండి మరికొన్ని స్టీమరులువచ్చి అధిక ప్రయాసతో ఆర్కేడీస్‌ను కదలించవలసివచ్చెను. అర్ధగంటకాలము ఆర్కేడీస్ అటునిటు కదలకుండెను. తరువాత మెల్లగా కుడిప్రక్కకు తిరిగెను. కాని దాని వెనుకభాగము అధికభారమయి యుండినందున రైల్వేజట్టీ తాకినది. ఆరైల్వేజట్టి భాగములో రెండువందల నిడివిగలది నాశనమైపోయెను. కాని స్టీమరుకి దెబ్బ తగులలేదు. అందుండిన వారు ఎవరును గాయపడలేదు.

ఆర్కేడీసుచరిత్ర

ఓరియంట్ అను స్టీమరుకు ఆర్కేడీసు సోదరి వంటిది. దీనియందు, 453 మంది మొదటితరగతి వారును, 316 మంది సంచారముచేయు ప్రయాణీకులును ప్రయాణముచేయుటకు వసతిగలదు. ఈ స్టీమరు ఆకృతిని నిర్ణయించుటలో చాల పాటుబడితిమని మేనేజరుల బోర్డు యొక్క చేర్మను ఆ స్టీమరును ప్రథమదఫా నీటిపై యుంచినపుడు చెప్పియుండిరి. సూయజుకాలువలో స్టీమరులపై విధించబడుచున్న పన్ను హెచ్చుగనే యున్నది. ఈ ఆర్కేడీసుస్టీమరు ఒక్కపర్యాయము సూయజు కాలువ మూలమున పోయివచ్చినపుడు చెల్లింపబడు మొత్తము పదునాలుగువేల పౌనలగుచున్నది. (రూ. అ. స్పె.)

సింగపూరు సమ్మెకట్టు

8 వేలమంది భారతీయులు చేరుట

సింగపూరు, డిసెంబరు 1:—

సింగపూరు కోలాలంపూరులలో యిటీవల అంటువ్యాధివంటి సమ్మెకట్లు కట్టబడినవి. తత్ఫల

(B. S.)

"సర్ కూర్మా తెలగ హాస్టలు" శంకుస్థాపన మహోత్సవమును గౌ॥ సర్ కె. వి. రెడ్డినాయుడుగారు గుంటూరులో జరిపిరి.



(B. S.)

గుంటూరులో యేర్పాటుచేసిన తెలగమహాసభ. పటమున సర్. కె. వి. రెడ్డినాయుడుగారు మధ్యనిలుచున్నారు



(T. S.)

వంగరాష్ట్ర గ్రంథాలయ సంఘ కార్యదర్శియగు శ్రీయుత టి. సి. దత్తాగారు పశ్చిమగోదావరిజిల్లా పర్యటనము చేయుచుండిరి. 24-11-36 తేది వీరు పెటపాడు నచ్చిరి.

జర్మనీలో నిషేధములు

బర్లిన్, డిసెంబరు 1:—

సారాయి మొదలగు మద్య పానీయములను తయారుచేయుటలో డిసెంబరునెల 7 వ తారీఖు నుండి గోధుమలు, వైయను ధాన్యములను, సారాయి మొదలగు మత్తుపానీయములను తయారుచేయువారు ఉపయోగించరాదని నిషేధించబడినది. మద్యపానములను విక్రయించువారి కవ ఇప్పుడు ఎంతమాత్రపు సరకున్నదో అంతనే తెలియజేయబడవలెనని శాసింపబడినది. ఈ నిషేధపు టుత్తరవుల నుల్లంఘించినవారికి ఖైదు యును, గొప్ప జుల్మానాలును సంప్రాప్తించ గలవు. గోధుమలును, గోధుమ పిండియును జనవరి మొదటి తారీఖునుండి విక్రయించరాదని నిషేధింపబడినది. (రూటర్స్)

(P. P. B.)

శ్రీమతి హిజాబ్ ఇంటియాజ్ అలీసతీగారు

ప్రథమ ముస్లిం వైమానికురాలు. ఉర్దూలో ఈమెకు ఎక్కువపాండిత్యమున్నది. 1936 సం॥ జనవరి నెలలో ఈమె వైమానికవిద్య ప్రారంభించిరి. జూన్ నెలలో ఈ విద్యను పూర్తిచేసి ఏ. లైసెన్సు పొందిరి.

(S. P. N. S.)

శ్రీమతి కల్యాణసుందరి సీతారాంగారు బి. ఎ. బి. యల్.

మద్రాసువందలి స్త్రీల క్రైస్తవకళాశాల యందు ఈమె ఉపాధ్యాయినిరాలుగ నుండెను. వీరు ఢిల్లీయందలి లేడి హార్డింజి మెడికలుకాలేజి హాస్టలువార్డెనుగ నియమింపబడుటచే గడచిన వారము ఢిల్లీకి వెళ్లిరి.

(C. B)

జైన్‌ముని శ్రీ మీా శ్రీ లాల్‌జీగారు

వీరు 261 దినములు ఉపవాసముచేసి, గత శుక్రవారము నాడు తమ ఉపవాసమును చాలించిరి.

ఆయుధసామగ్రి రవాణా నిషేధపు బిల్లు

దట్టముగ ఆమోదింపబడుట

లండన్, డిసెంబరు 1.—

ఇటలీనను కామన్సుసభలో స్పెయిను రేవులను బ్రిటిష్‌వారలు ఆయుధసామగ్రిని తీసుకొనిపోవుటను నిషేధించు బిల్లు మూడవ రీడింగు ఆమోదింపబడెను. ఒక స్పెయిను రేవులకే కాక పోర్చుగలు రేవులకుకూడ ఈ నిషేధము అనువర్తింపవలయునని అపోజిషనువర్గమువారు పట్టుబట్టిరి. "స్పెయినుదేశపు రేవులు చుట్టుప్రక్కలయున్న రేవులకు బ్రిటిష్‌వారలు ఆయుధసామగ్రిని తీసికొనిపోకూడదని" బిల్లును సవరించుటకు ప్రభుత్వమువారు అంగీకరించిరి. అందుపై బిల్లు మూడవ రీడింగు ఆమోదింపబడెను. అనుకూలముగ 182 మంది, ప్రతికూలముగ 88 మంది సమ్మతుల నొసగిరి.

డిసెంబరు 3-వ తేదీన ప్రభువులసభలో ఈ బిల్లుపై చర్చ జరుగును.



(C. B.)

మాడ్రిడునగరమున బాంబుల మూలమున కలిగిన నష్టము—భవనములు నాశనమైనవి. యుద్యానవనములలోని చెట్లు ప్రేళ్లతోగూడ పెకళించుకొనివచ్చినవి. మంచి నీటిపాకదల గొట్టములు చెడిపోయినవి.



(C. B.)

అష్టమ ఎడ్వర్డు సార్వభౌముని దక్షిణవేల్సు పర్యటనము. రాజుగారు అబర్‌టిక్‌లోని ఆట స్థలములోనికి వచ్చుచున్నారు. నిరుద్యోగులు కుటుంబీకులు మార్గమునకిరుప్రక్కల నిలుచియుండిరి. వీరికిసహాయము చేసెదమని రాజుగారు అభయహస్త మొసంగుచున్నారు.

(C. B.)

చెంటివాండ్ర పాఠశాల (మైలాపూరు, మదరాసు) నూతన భవనముల ప్రారంభోత్సవమును డిసెంబరు 1 వ తేదీ సాయంకాలము మదరాసు గవర్నరు దంపతులు జరిపిరి.

సోవియట్ క్రొత్త రాజ్యాంగము

కాంగ్రెసు ఏకగ్రీవముగ నామోదించుట

మాస్కో, డిసెంబరు 1:—

సోవియట్ నూతన రాజ్యాంగపు చిత్తుపట్టమ సోవియటు యూనియనుల కాంగ్రెసులో ఏకగ్రీవముగ ఆమోదింపబడెను. ఆ సమయమున హర్షధ్వనులు చెలరేగుచుండెను. స్టాలిన్‌గారు దీర్ఘాయుష్మంతుడగుగాక! యను పెనుకేకలు మిన్నుముట్టుచుండెను. పవరణ తీర్మానముల నన్నిటిని తుది చిత్తు చట్టమునందు మార్చుటకై స్టాలిన్‌గారి నాయకత్వము క్రింద రెండువందల మంది గల ఒక కమిటీ నియమించబడెను. (రూటర్స్)

Printed & Published by K. Nageswara Rao, at Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, G. T. Madras.:—Editor K. Nageswara Rao